# బోధనాక్రమం - 8 గ్రంథాలయ సూచీకరణ ప్రయోగం

ఈ పాఠ్యాంశము డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అందిస్తున్న గ్రంథాలయ సమాచారశాస్త్రం (బి.యల్.ఐ.యస్సి.) కొరకు రూపొందించిన ప్రణాళికలోని గ్రంథాలయ వర్గీకరణ ప్రయోగంలోని అంశాలను చర్చిస్తుంది. ఇది 1985లో ప్రచురించిన పాఠ్య ప్రణాళికకు పరిష్కరించిన ప్రచురణ అనువాదం. ఇందలి అంశాలు వారు చదువబోయే విషయానికి సంబంధించిన మౌలికాంశములు సౌకర్యం కోసం పాఠ్యప్రణాళికను ఖండాలుగా, భాగాలుగా విభజించడమైనది. ఈ పాఠ్యాంశంలో రెండు ఖండాలున్నాయి. రెండు ఖండాలలో ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు 2వ మార్పు (ఎఎసిఆర్2)ను అనుసరించి వ్రాశారు. మొదటి ఖండంలో పుస్తకాలు, పత్రికలులో వివిధ రకాలను సూచీకరించుట వివరిస్తుంది. రెండవ ఖండంలో పుస్తకేతర పఠన పరికరాలను సూచీకరించబడ్డాయి. మొదటి ఖండంలో ఎనిమిది యూనిట్లు ఉన్నాయి. ఈ యూనిట్లన్ని విద్యార్థులు తమంతట తాము చదువుకోవడానికి వీలుగా రూపొందించబడ్డాయి. ప్రతి యూనిట్‌లో విషయ సూచికతో ఆరంభమయి, యూనిట్ లక్ష్యాలు, ఉద్దేశాలుతో పాటు అందలి అంశాలను పరిచయం చేస్తారు. విషయాంశము చిన్న చిన్న యూనిట్లుగా సబ్ హెడ్డింగ్స్‌తో విడగొట్టబడింది. మీరు విషయాన్ని ఎంతవరకు అర్థం చేసుకోగలిగారో తెలుసుకోవడానికి స్వయం తనిఖీ అభ్యాసాలు ఇవ్వబడ్డాయి.

ఒక గ్రంథాలయంలోని పఠన పరికరాలను తెలుపుటకు సూచీ సహకరిస్తుంది. సాంకేతిక నియమాలపై ఆధారపడి అడిగే రకరకాల ప్రశ్నలకు సూచీ సమాధానాలను ఇస్తుంది. చాలమంది వ్యక్తులు, సంస్థలు సూచీ నియమాలను రూపొందించారు. వాటిలో ఎఎసిఆర్2 మరియు డా॥ యస్.ఆర్. రంగనాథన్ గారి వర్గీకృత సూచీ కల్పించాలా ప్రచారం పొంది మన గ్రంథాలయాలలో వినియోగిస్తున్నారు.

ఈ పుస్తకం ఒకటవ ఖండం : ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పు (ఎఎసిఆర్2)

BRAOU

# ఖండం-1 : ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పు (AACR2)

ఈ పుస్తకంలో AACR2 గా విస్తృతి పొందిన ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు 2వ కూర్పు గూర్చి తెలుపుతుంది. AACR2 బహుళ ప్రచారం పొందడమేకాక ప్రపంచవ్యాప్తంగా వినియోగిస్తున్న సూచీకల్పం. సూచీకరణ సిద్ధాంతంలో మీరు దీని చరిత్ర, అభివృద్ధి గురించి చదివే ఉంటారు.

ఈ ఖండాన్ని ఎనిమిది పాఠ్యభాగాలు (యూనిట్లు)గా విభజించాం. ప్రతి భాగం ఒక ప్రత్యేక అంశాన్ని తెలుపటంతోపాటు, సూచీ ప్రయోగంలో సంభవించే ఒకే రకమయిన సమస్యలను ఒక దగ్గరకు చేర్చుతుంది. కల్పంలోని నియమాలను బోధించడానికి చాలా ఉదాహరణ లిచ్చి విపులంగా చెప్పడానికి ప్రయత్నించాం.

మొదటి భాగంలో AACR2 పరిచయంచేసి, దాని నిర్మాణం, వర్ణన స్థాయి, ప్రధాన పద్దు తయారి, వివిధ రకాల పద్దుల తయారి మొదలైనవి ఉన్నాయి.

రెండవ భాగం విషయ శీర్షికలను తెలుపుతుంది. పఠన పరికరాలకు విషయ పద్దులను తయారుచేయడం సూచీకరణలో మరొక ప్రధాన విషయం. ఎక్కువమంది పాఠకులు సూచిని విషయ నామంతో సంప్రదిస్తారు. ఈ భాగంలో సియర్స్ జాబితా ననుసరించి విషయపద్దుల తయారీని తెలుపుతుంది.

భాగం-3 లో ఒక రచయిత రచనలలో పేరు నమోదు తెలుపుతుంది. రచయిత పేరులో రెండు లేదా మూడు భాగాలు ఉంటాయి. పాశ్చాత్య వ్యక్తుల పేర్లలో ముందు నామం, మధ్య నామం, ఇంటి పేరు అను మూడు భాగాలు ఉంటాయి. వాటిలో ఇంటి పేరును శీర్షికగా నమోదు చేస్తారు. భారతీయ నామాలలో వివిధ పద్ధతులను అనుసరిస్తున్నారు. ఈ భాగంలో వాటన్నింటిని ఉదాహరణలు సహితంగా చర్చించాం.

వివిధ పేర్ల నుండి శీర్షిక ఎన్నిక (కల్పితనామాలు, బిరుదులు, పేరులో మార్పులు), ఆచూకీ పద్దులను రాసే విధానం నాల్గవ భాగంలో తెలిపాం.

భాగం-5 లో పంచుకున్న బాధ్యతలు, సంపాదకుని నేతృత్వంలో వెలువడిన రచనలున్నాయి. సాధారణంగా పుస్తకాలను ఇద్దరు లేదా ఎక్కువమంది రచయితలు, సంపాదకులు, అనువాదకులు, చిత్రకారులు, సంకలనకర్తలు, సహకారులు మొదలైనవారు తయారుచేస్తారు. AACR2 ఈ విధమయిన వాటిని ఎలా సూచీకరించాలో తెలుపుతుంది.

6వ భాగం సంస్థాగత నామాలను తెలుపుతుంది. పుస్తకాలను వ్యక్తిగత రచయితలు మాత్రమే రాయరు. ప్రభుత్వాలు, సంస్థలు, కమిటీలు, కమిషన్‌లు, సమావేశాలు / మహాసభలు, సంతలు, ఎగ్జిబిషన్‌లు మొదలైనవి కూడా రచనలను వెలికితేవడంలో బాధ్యత వహిస్తాయి.

7వ భాగం మాలకింద, బహు సంపుటాలు, ఏకరూప గ్రంథనామం, పేరు తెలియని వ్యక్తుల ప్రచురణల గురించి తెలుపుతుంది.

ఆఖరి భాగంలో (యూనిట్ 8) పత్రికలకు సంబంధించిన సూచీకరణ వివరాలు ఉన్నాయి.

BRAOU

# భాగం-1 : ఎ.ఎ.సి.ఆర్.2 (AACR2) ఉపోద్ఘాతం, నిర్మాణం

## విషయ సూచిక

1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

1.1 ప్రవేశిక

1.2 ఎ.ఎ.సి.ఆర్.2 (AACR2) నిర్మాణం

1.2.1 1వ భాగం : వర్ణన

1.2.2 వర్ణన స్థాయులు

1.2.3 2వ భాగం : శీర్షిక

1.3 సూచీ పద్దుల భౌతిక రూపం, నిర్మాణం

1.4 పద్దుల రకాలు

1.4.1 ప్రధాన పద్దు

1.4.2 ఉపపద్దులు

1.4.3 ఆచూకీ పద్దులు

1.5 పఠన పరికరపు వర్ణన

1.6 పద్దు నిర్మాణం

1.7 ముఖ్యవిషయాలు

1.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1.9 అభ్యాసాలు

1.10 చదవదగిన పుస్తకాలు

1.11 పద కోశం

BRAOU

## 1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

నిఘంటు సూచికి చెందిన (AACR2) ఆంగ్లో అమెరికన్ కేటలాగింగ్ నియమాలు 2వ కూర్పు ననుసరించి సూచీ నిర్మాణం గూర్చి ఈ భాగంలో తెలుసుకుందాం. కార్డు సూచి నిర్మాణం, కార్డులో చేర్చవలసిన వివరాలను విశదపరచడమైనది.

ఈ భాగం చదివిన తరువాత మీరు కింది వివరాలు తెలుసుకుంటారు.

* AACR2 నిర్మాణం
* సూచీ పద్దు వర్ణన
* వివిధ రకాల పద్దులు

## 1.1 ప్రవేశిక

సూచీ ఉద్దేశాలు, లక్ష్యాలను సూచీ సిద్ధాంతంలో మీరు తెలుసుకున్నారు. సూచీ ప్రయోగంలో పుస్తకాలకు, పత్రికలకు వివిధ రకాల పద్దులను తయారుచేసి ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తారు. సూచీ పద్దుల తయారీ, సూచీ పద్దులలో పుస్తక వర్ణనకు, సూచీ కల్పం (కోడ్) రూపంలో ఇచ్చిన నియమాలు, మార్గదర్శక సూత్రాలను పాటించాలి. ఈ నియమాలను పాటించడంలోని ప్రధాన ఉద్దేశం, సూచీ ప్రయోగంలో ఏక రీతి, ఏక రూపం సాధించడమే.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలు రాయండి ?

ii) ఈ భాగం చివరన ఇచ్చిన సమాధానాలతో మీ జవాబును పోల్చి చూసుకోండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 1.2.2 వర్ణన స్థాయి

ఒక పఠన పరికరపు సూచీ పద్దులో చేర్చు వర్ణన ఆ గ్రంథాలయపు రకం, అక్కడి వినియోగదారులపై ఆధారపడి ఉంటుంది. అన్ని గ్రంథాలయాలు, సూచిలో పఠన పరికరాల పూర్తి వివరాలు ఇవ్వలేవు. వివిధ స్థాయుల గ్రంథాలయాల వాఙ్మయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని AACR-2 మూడు స్థాయుల వర్ణనను సిఫారసు చేసింది. గ్రంథాలయాలు వారి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని తమకు కావలసిన వర్ణన స్థాయిని ఎన్నుకొనవచ్చు.

### (i) మొదటి స్థాయి వర్ణన :

మొదటి స్థాయి వర్ణనలో ఒక పఠన పరికరాన్ని, గ్రంథాలయ సముదాయంలో గుర్తించడానికి అవసరమైనంతవరకు మాత్రమే చేరుస్తారు. మొదటి స్థాయి వర్ణనలో కింద వివరించిన క్షేత్రాలు చేర్చవలసి ఉంది.

గ్రంథనామం/మొదటి రచనా బాధ్యత, రూపం, సంఖ్య లేదా మరే విధంగానయినా ప్రధాన పద్దు శీర్షికకు భిన్నంగా ఉంది - కూర్పు- ప్రచురణ - సామగ్రి వివరం - ప్రచురణకర్త, ప్రచురణ తేది - నోట్సు విభాగం - ప్రమాణ సంఖ్య. పాతూరి నాగభూషణం రచించిన పుస్తకం మొదటి స్థాయి వర్ణన.

BRAOU

నాగభూషణం, పాతూరి. గ్రంథాలయ శాస్త్ర ప్రథమ పాఠములు - సేవాశ్రమ గ్రంథమాల, 1982 XII, 272 పు.

### (ii) రెండవ స్థాయి వర్ణన :

పఠన పరికరపు వర్ణనకు అవసరమయిన క్షేత్రాల వర్ణనకు కావలసిన నిబంధనలు ఈ స్థాయిలో సూచించాం. వర్ణనకు ఇది ఆదర్శమైన స్థాయి. దీన్ని మాధ్యమిక, పెద్ద గ్రంథాలయాలలో వినియోగిస్తారు. కింద ఇచ్చిన వివరణలో 2వ స్థాయిలో చేర్చవలసిన అన్ని క్షేత్రాలు చూపాం.

ప్రధాన గ్రంథ నామం (ప్రచురణ సామగ్రి వివరణ) = సమాంతర గ్రంథ నామం : గ్రంథ నామానికి సంబంధించిన ఇతర సమాచారం.

మొదటి రచనా బాధ్యత; గ్రంథ రచనకు బాధ్యులైన ఇతర వ్యక్తులు లేదా సంఘం కూర్పు

గ్రంథం కూర్పుకు బాధ్యులైన వ్యక్తి - ప్రచురణ సామగ్రి మొదలైన వివరణ - ప్రచురణ స్థలం : ప్రచురణ కర్త, ప్రచురణ తేదీ మొదలైన వివరాలు - గ్రంథం భౌతిక వివరాలు; కొలతలు - (గ్రంథమాల నామం / గ్రంథమాల ప్రచురణకు బాధ్యులైన వారి వివరాలు, అంతర్జాతీయ ప్రమాణ గ్రంథమాల సంఖ్య (ISSN). ఉప గ్రంథమాల నామం, ఉపగ్రంథమాల ప్రామాణిక నోటు విభాగం - అంతర్జాతీయ ప్రమాణ పుస్తక సంఖ్య (ISBN)

రెండవ స్థాయి వర్ణన ఎక్కువ గ్రంథాలయాల అవసరాలను తీర్చుతుంది. పఠన పరికరాలకు పద్దులను రాసేటప్పుడు మనం ఈ స్థాయినే వినియోగిస్తాం. ఉదా॥

నాగభూషణం, పాతూరి
గ్రంథాలయ శాస్త్ర ప్రథమ పాఠములు
పాతూరి నాగభూషణం - పెదపాలెం : సేవాశ్రమం, 1982
272 పు; 23 సెమీ. (గ్రంథాలయ శాస్త్ర ప్రచురణలు)

తయారీలకు ఏ విధమైన నియమాలు ఇవ్వలేదు. దీనికొరకు అనుసరించవలసిన నియమాలు ప్రతి భాగంలోను ప్రధాన పద్దు, ఉప పద్దుల కింద ఉదాహరణ సహితంగా చర్చించాం. హద్దులు (Indentions) ఇతర పద్దుల ఆచూకీ, పరిచయ సంఖ్యలు, ప్రవేశ సంఖ్యలకు సంబంధించిన నియమాలు కూడా AACR-2 లో ఇవ్వలేదు. పై క్షేత్రాలన్నింటికి గ్రంథాలయాలలో వారి వారి స్వంత నియమాలు అనుసరిస్తున్నారు.

ప్రామాణిక విషయ శీర్షికల కొరకు సియర్స్ లిస్ట్ ఆఫ్ సబ్జక్ట్ హెడింగ్స్ (Sears List of Subject Headings) అనే ప్రచురించిన విషయ శీర్షికల జాబితాను వినియోగిస్తున్నారు. సియర్స్ విషయ పద్దుల జాబితా నుండి విషయ శీర్షికలను ఎలా ఎన్నిక చేసుకోవాలో సూచీ సిద్ధాంతంలో నేర్చుతారు. ఈ అంశాన్ని ప్రయోగంలో రెండవ భాగంలో ప్రస్తావించాం.

**అవగాహనా ప్రశ్నలు - 3**

ప్రవేశ బిందువు అంటే ఏమిటి ? పద్దులో ప్రవేశ బిందువును ఎలా సూచిస్తారు ?

<u>గమనిక</u> : (i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలు రాయండి.

(ii) మీ సమాధానాలను ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూసుకోండి.

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 1.3 సూచీ పద్దు భౌతిక స్వరూపం, నిర్మాణం

BRAOU

సూచీకరణ భౌతిక రూపాలైన ముద్రిత పుస్తక సూచి, గుచ్ఛ సూచీ, కార్డు సూచీ, సూక్ష్మ రూపం, యాంత్రిక పఠన సూచి మొదలగు వాటి గురించి సూచీకరణ సిద్ధాంతంలో విశదంగా నేర్చుకున్నాం. వీటిలో కార్డు సూచీ విధానం అత్యంత ఆదరణ పొందింది. AACR-2 ని ఉపయోగించి పద్దులను తయారుచేసే ముందు ఈ కార్డు నిర్మాణం తెలుసుకోవడం ఎంతో అవసరం. గ్రంథాలయ సూచీకరణ పద్దులను 12.5 సెం.మీ. × 7.5 సెం.మీ. లేదా 5 అం. × 3 అం. కొలత గల దళసరి కార్డులపై తయారుచేస్తారు. ఒక పద్దుకు కార్డు మూలం అవుతుంది. ఇలా తయారైన కార్డు ఎడమ భాగంలో రెండు నిలువు గీతలు, కార్డు పై భాగంలో ఒక అడ్డు గీత ఉంటాయి. నిలువు గీతల్ని హద్దులు (Indentions) అంటారు. మొదటి నిలువు గీతను మొదటి హద్దుగా, రెండవ నిలువు గీతను రెండవ హద్దుగా వ్యవహరిస్తారు.

ఒక ఊహాత్మక మూడవ నిలువు గీతను కూడ పరిగణనలోకి తీసుకుంటారు. పఠన పరికరపు వర్ణనను రాసేటప్పుడు దానిని మూడవ హద్దుగా పరిగణిస్తారు.

ఒక పద్దు శీర్షికను అడ్డు గీత మీద రాస్తారు. పద్దులో వాఙ్మయ వర్ణన రాయునప్పుడు ఈ హద్దులు బాగా ఉపయోగపడతాయి. ఇవి వివిధ భాగాల శీర్షికల ఆరంభం, పేరాల ప్రారంభం తెలియజేస్తాయి. శీర్షికల పొడిగింపు (Continuation) వర్ణనలోని ప్రతి పంక్తి ఈ హద్దుల ద్వారా చూపవచ్చు. ఈ విధంగా చెయ్యడం వలన, పద్దులోని ప్రతి అంశానికి నిర్దిష్టమయిన ప్రారంభ, ముగింపు బిందువులు ఉంటాయి. సూచిలో వివిధ పఠన పరికరాలకు సంబంధించిన వాఙ్మయ వర్ణనలు వెతకడంలో పాఠకులకు ఏ రకమయిన గందరగోళం ఉండదు.

**గమనిక :** (i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలు రాయండి

(ii) మీ సమాధానాలను ఈ అధ్యాయం చివర ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూసుకోండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 1.4.1 ప్రధాన పద్దు

గ్రంథాలయంలోని పఠన పరికరాలకు ప్రధాన పద్దు ఆధారం. ప్రధాన పద్దులో పూర్తి వాఙ్మయ వివరాలను చేర్చుతారు. ప్రధాన పద్దును AACR-2 "ఒక అంశానికి సంబంధించి పూర్తి వివరాలను తెలిపే రికార్డుగా, ఒకే రూపంలో ఉండి, గుర్తించడానికి, తిరిగి పొందటానికి అనువుగా ఉండేది"గా నిర్వచించింది. ప్రధాన పద్దులో ఇతర పద్దులకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఇచ్చి, వాటన్నింటికి కూడా సూచీలో పద్దులను ఇవ్వాలి. ప్రధాన పద్దులో పొందుపరచవలసిన అంశాలు : 1. శీర్షిక, 2. వర్ణన, 3. ఇతర పద్దుల వివరాలు, 4. పరిచయ సంఖ్య, 5. ప్రవేశ సంఖ్య.

| పరిచయ సంఖ్య | శీర్షిక | |
|---|---|---|
| ప్రవేశ సంఖ్య | | గ్రంథ నామం / రచయిత .- ప్రచురణ వివరాలు.<br>భౌతిక వర్ణన .- (గ్రంథమాల వివరాలు)<br>నోట్ విభాగం<br>ప్రమాణ పుస్తక సంఖ్య<br>ఇతర పద్దుల వివరాలు |

BRAOU

**శీర్షిక :**

నిఘంటు సూచిలో శీర్షిక ఒక పదం లేదా పద సముదాయం ఉంటుంది. AACR-2 లో ఒక పఠన పరికరానికి శీర్షిక ఎన్నిక - దాన్ని ప్రచురించిన భాషపై లేదా గ్రంథకర్తృత్వ స్థితిపై ఆధారపడి ఉంటుంది. శీర్షిక రచయిత పేరు, సంస్థాగత నామం, లేదా కొన్నిసార్లు గ్రంథనామం పేరు కావచ్చు. గ్రంథకర్తృత్వ స్థితి అంటే - ఆ పఠన పరికరం, ఒకరు, ఇద్దరు, ముగ్గురు లేక అంతకంటే ఎక్కువమంది రచయితలు రాయవచ్చు. గ్రంథకర్తృత్వ పరిస్థితిని బట్టి వారిలో ఒకరిని ప్రధాన పద్దుకు శీర్షికగా ఎన్నుకొని, మిగిలినవారికి ఉపపద్దులను తయారుచేయవచ్చు. శీర్షిక ఎన్నిక, నమోదుల గురించి తరువాత చర్చించుకుందాం.

ప్రధాన పద్దు శీర్షికను అడ్డుగీతపై మొదటి హద్దు నుండి రాయాలి. కొన్నిసార్లు శీర్షిక మొత్తం మొదటి లైను మీద రాయలేము. అట్టి సందర్భాలలో కొనసాగింపు మూడవ ఊహారేఖ లేదా హద్దు నుండి రాయాలి. ఒక పదం లేదా పద సముదాయంలో ప్రవేశ అంశాలు, ద్వితీయ అంశం, ప్రత్యేకీకరించు అంశాలు ఉంటాయి. శీర్షికలో ఎక్కువగా నమోదు

**సంస్థాగత నామం కింద ప్రధాన పద్దు**

| | | |
|---|---|---|
| | | భారతదేశం, విద్యామంత్రిత్వ శాఖ |
| | | |

రచయిత తెలియని, అనిశ్చిత (Uncertain), ముగ్గురు కంటె ఎక్కువ రచయితలు లేదా బహు గ్రంథకర్తృత్వాన్ని, ఇంకా సంపాదకుని గ్రంథకర్తృత్వంలో వెలువడిన పుస్తకాలకు, గ్రంథనామాన్ని శీర్షికగా ఎన్నుకొంటారు.

గ్రంథనామ ప్రధాన పద్దులో, పుస్తకపు పేరు మొదటి అడ్డు గీతపై, మొదటి హద్దు నుండి ప్రారంభిస్తారు. గ్రంథనామ ప్రధాన పద్దు రాయుటలో లంబమాన హద్దు (Hanging Indention) అనుసరిస్తారు. లంబమాన హద్దు గల పద్దులలో సహాయకులు, సంపాదకులు, ప్రచురణాది వివరణకు సమాచారాన్ని 2వ హద్దు నుండి కొనసాగిస్తారు.

BRAOU

| | | |
|---|---|---|
| | మహాత్ముని జీవితం / కృష్ణారావు, పి.జి... మొ | |
| | | విజయవాడ : ప్రగతి, 1996. |

ఇప్పటివరకు మీరు శీర్షిక అంటే ఏమిటో, వివిధ రకాల శీర్షికలు, పద్దులో శీర్షికలను ఎలా నమోదు చేయాలో తెలుసుకున్నారు. శీర్షిక తరువాత, పద్దులో పఠన పరికరపు వర్ణన చేరుస్తారు. తరువాతి భాగంలో వర్ణనలోని వివిధ క్షేత్రాలు, ప్రధాన క్షేత్రాలను సంధాన పరచటానికి వినియోగించే వివిధ సంజ్ఞలు, ఉదాహరణలతో కూడిన ఉపక్షేత్రాల వర్ణన ఉన్నాయి.

పెట్టాలి. ఉదా : గ్రంథ నామ క్షేత్రం. ఒక క్షేత్రం లేదా అంశాన్ని వదిలివేసినప్పుడు, వదిలివేసిన గుర్తులను రాయకూడదు. వర్ణనను నాలుగు పేరాలుగా ఇవ్వాలి. మొదటి పేరాలో 1) గ్రంథ నామం, గ్రంథకర్తృత్వ బాధ్యత, 2) కూర్పు, 3) ప్రచురణాది వివరణలు ఉంటాయి. రెండవ పేరాలో భౌతిక వర్ణన, మాలా వివరణలు ఉంటాయి. మూడవ పేరాలో వివరణ, నాల్గవ పేరాలో ప్రామాణిక సంఖ్యలు వేస్తారు. వర్ణనలో చేర్చవలసిన వివిధ క్షేత్రాలను కింద విపులంగా చర్చించాం.

## గ్రంథనామం, రచనా బాధ్యతల క్షేత్రం :

ఈ క్షేత్రంలో రెండు ప్రధాన భాగాలు ఉన్నాయి. అవి గ్రంథ నామం, రచనా బాధ్యత. గ్రంథ నామ క్షేత్రం తిరిగి వివిధ అంశాలుగా విడగొట్టారు.

1. ప్రధాన గ్రంథ నామం
2. ప్రచురణ సామగ్రి వివరణ
3. సమాంతర గ్రంథ నామం
4. మిగిలిన గ్రంథ నామ సమాచారం
5. ప్రత్యామ్నాయ గ్రంథనామం

## ప్రధాన గ్రంథనామం :

1. 1B1 నియమం ప్రకారం ప్రధాన గ్రంథ నామాన్ని పఠన పరికరపు ముఖపత్రంలో ఉన్నది ఉన్నట్లుగా పదాలు, వరుసక్రమం (Spelling), గుణింతం రాయాలి. దీనిని రెండవ హద్దు నుండి ప్రారంభించి కొనసాగింపు మొదటి హద్దు నుండి రాయాలి. ఉదా : ఆంధ్రప్రదేశ్‌లో వయోజన విద్య

ఒకే పఠన పరికరానికి రెండు గ్రంథనామాలు ఉన్నప్పుడు, ముఖ పత్రంపై ఇచ్చిన గ్రంథ నామాన్ని ప్రధాన గ్రంథ నామంగా స్వీకరించి, రెండవ పేరును ప్రత్యామ్నాయ గ్రంథ నామంగా స్వీకరిస్తారు. ప్రత్యామ్నాయ గ్రంథ నామాన్ని ప్రధాన గ్రంథ నామంలో భాగంగా తీసుకుంటారు. ప్రధాన గ్రంథ నామానికి, ప్రత్యామ్నాయ గ్రంథ నామానికి నడుమ సంధాన సంజ్ఞగా 'లేదా' అనే పదం రాసి, దానికి ముందు, వెనుక కామాలు (,) లు రాయాలి.
Shakunthalam, or, Lost Ring.

BRAOU

## అవగాహన ప్రశ్నలు-6

(ఎ) వర్ణనలోని వివిధ క్షేత్రాలు ఏవి ?

(బి) సంధాన సంజ్ఞల వినియోగపు ఉద్దేశం ఏమిటి ? ప్రతి క్షేత్ర వర్ణనకు ముందు ఏ సంధాన సంజ్ఞను వినియోగిస్తారు?

<u>గమనిక</u> : (i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలు రాయండి

(ii) మీ సమాధానాలను ఈ భాగం చివరన ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూసుకోండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## ప్రచురణ సామగ్రి నామం (General Material Description or GMD)

ఒక పఠన పరికరం ఏ రూపంలో ఉందో తెలియజేయటానికి GMD ని ఉపయోగిస్తారు. ఉదా : సూక్ష్మరూపాలు, మ్యాపులు. కింద ఇచ్చిన జాబితాలో దేనినైనా వినియోగించుకొనవచ్చు. GMD వినియోగం, అవసరాన్ని బట్టి ఉంటుంది. తప్పనిసరి కాదు. సాధారణంగా GMD ని పుస్తకేతర పఠన పరికరాలకు వినియోగిస్తారు.

**LIST I (British use)** **List 2 (North American use)**

ఉదా : The spirit of 'C' : an introduction to modern programming / Henry Mullish and Herbert L Cooper.

ఇద్దరు లేదా ముగ్గురు రచయితలు ఉన్నపుడు ' , ' 'and' అనే సంయోగ సంకేతాలను ఉపయోగిస్తూ సూచించవచ్చు. ముగ్గురి కంటే ఎక్కువ మంది రచయితలు ఉన్న పక్షంలో మొదటి రచయిత పేరు చివర ... (et al) అని రాయాలి.

ఉదా : Advanced Inorganic Chemistry / Satyaprakash ... [et al].

గ్రంథ రచనకు సహకరించినవారు అనేకమంది ఉండవచ్చు. అనువాదకులు, సంకలనకర్త, పరిష్కర్త మొదలైన వారి వివరాలను పద్దులో నమోదు చేసేటపుడు ' ; ' విరామచిహ్నం వాడాలి.

ఉదా : గురజాడ రచనలు : కవితల సంపుటం / గురజాడ అప్పారావు; పరిష్కర్త సెట్టి ఈశ్వరరావు.

**కూర్పు వివరాలు :**

గ్రంథం తాలూకు రెండవ, మూడవ మొ॥ ముద్రణలు, పరిష్కృత, విస్తృత ముద్రణలు, శతజయంతి ముద్రణ, విద్యార్థి ప్రతి, తదితర వివరాలు ఈ క్షేత్రంలో ఇవ్వాలి.

| | |
|---|---|
| Second Edition : 2nd ed. | 2వ కూర్పు |
| Third revised edition : 3rd rev. ed. | 3వ పరి. కూర్పు |

**ప్రచురణ, పంపిణీ మొదలైన వివరాలు**

గ్రంథ ప్రచురణ వివరాలను ఈ విభాగం తెలియచేస్తుంది. గ్రంథ ప్రచురణ స్థలం, ప్రచురణకర్త, ప్రచురణ తేదీలను కింది విధంగా విరామ చిహ్నాలను ఉపయోగిస్తూ పద్దులో నమోదు చేయాలి.

ఉదా : కుటుంబరావు సాహిత్యం / సంపా. కేతు విశ్వనాథరెడ్డి . -
2వ కూర్పు . - విజయవాడ : విశాలాంధ్ర పబ్లికేషన్స్, 1984.

గ్రంథంలో ప్రచురణ స్థలాలు లేదా ప్రచురణకర్తలు ఒకరి కంటే ఎక్కువ ఉన్నపుడు మొదట ఇచ్చిన వివరాలు మాత్రమే ఉపయోగించాలి.

BRAOU

ఇప్పటివరకు వాఙ్మయ వర్ణనలోని మొదటి పేరాగ్రాఫ్‌లో ఇవ్వాల్సిన అంశాలను తెలుసుకున్నాం. ఇక రెండవ పేరాలో ఏ వివరాలు ఇవ్వాలో నేర్చుకుందాం.

## భౌతిక వివరాలు :

ఈ విభాగంలో పుస్తకం తాలూకు కొలతలు, పుటలు, సంపుటాలు మొ॥ వివరాలు ఉంటాయి. ఈ సమాచారాన్ని బట్టి పుస్తక భౌతిక రూపం గమనించవచ్చు.

పుస్తకంలోని తొలి పుటల వివరాలు చిన్న రోమన్ అంకెలతోను, మొత్తం పుటలను అరబిక్ అంకెలలోను సూచించాలి. పుస్తకాన్ని సంపుటాలుగా ప్రచురిస్తే సంపుటాల సంఖ్యను పేర్కొనాలి. సంపుటాలు అసంపూర్తిగా ఉంటే సంపుటపు యొక్క రూపం V ను ఉపయోగిస్తూ సూచించాలి. తొలిపుటలకు, మొత్తం పుటల సంఖ్యకు మధ్య ' , ' ను విరామ చిహ్నంగా వాడాలి. చిత్రకారులను సూచించడానికి ' : ' విరామ చిహ్నం వాడుతూ ill (చిత్ర) అనే సంక్షిప్త రూపం వాడాలి. పుస్తకం పరిమాణం తెలుపడానికి ' ; ' విరామ చిహ్నం వాడుతూ సైజు సెం.మీ.లలో సూచించాలి. పరిమాణం ఎప్పుడూ (fraction) లో చూపక సరిసంఖ్యగానే చూపించాలి.
ఉదా ॥ xvi, 450 పు. ; 20 సెం.మీ.

**గ్రంథమాల విభాగం**

ఏ గ్రంథమాల కింద సూచీకరణ చేసే గ్రంథాన్ని ప్రచురించారో ఆ వివరాలు బ్రాకెట్‌లో తెలియచేయాలి.
ఉదా : vii, 68 పు. ; 18 సెం.మీ. - (మోనోగ్రాఫ్ సిరీస్; 7)

గ్రంథమాల సంపాదకుడు ఉన్నపుడు '/' విరామచిహ్నం ఉపయోగించి తెలియచేయాలి. అలాగే గ్రంథమాల సంఖ్యకు ముందుగా ';' విరామ చిహ్నం వాడాలి.

### ఇతర పద్దుల వివరణ (Tracings):

రెండవ విభాగంలోని నియమాలను అనుసరించి ప్రధాన పద్దు మూల ప్రవేశ బిందువులు (మూల వ్యక్తిగత రచయిత, సంస్థ లేక గ్రంథ నామం) లను ఎన్నికచేసి పద్దులను తయారుచేస్తారు. మిగిలిన శీర్షికలు లేదా ప్రకాశ బిందువులకు ఉపపద్దులు ఇస్తారు.

ప్రధాన పద్దు చివరిలో ఇచ్చిన ఇతర పద్దుల వివరణ ఒక అంశానికి నిర్మించవలసిన ఉపపద్దుల శీర్షికలన్నింటిని తెలియజేస్తుంది.

ఇతర పద్దుల వివరణను రెండవ హద్దు నుండి ప్రారంభించి ప్రత్యేక పేరాగా రాస్తారు. ముందుగా విషయ పద్దుల శీర్షికను అరబిక్ అంకెతో రాసి, తదుపరి రోమన్ అంకెలతో మిగిలిన శీర్షికలను రాస్తారు.

1. తెలుగు కవిత్వం I. జాషువా II. గ్రంథ నామం

ఆచూకీ పద్దులలో రాసే శీర్షికలను ఇతర పద్దుల వివరణలో చేర్చారు. ఇతర పద్దుల వివరణ ప్రధాన పద్దులో పట్టనప్పుడు, మిగిలిన సమాచారం రాయటానికి కొనసాగింపు కార్డు వాడ్తారు.

### పరిచయ సంఖ్య (Call Number)

ఒక అంశపు వర్గ సంఖ్య, పుస్తక సంఖ్య కలిసినదే పరిచయ సంఖ్య. ముఖ పత్రం వెనుక వైపు నుండి పరిచయ సంఖ్యను నిశ్చయించవచ్చు. గ్రంథ సముదాయంలో ఆ పుస్తకం స్థానాన్ని తెలియజేయటాన్ని సూచీ పద్దులలో పరిచయ సంఖ్యను వేస్తారు.

ఉదాహరణలో చూపినట్లు పరిచయ సంఖ్యను ఎడమ వైపు పై మూలలో వెయ్యాలి. అడ్డు గీత పై భాగంలో వర్గసంఖ్యను, పుస్తక సంఖ్యను అడ్డు గీతపైన వెయ్యాలి.

పరిచయ సంఖ్య 616 GEE

వర్గ సంఖ్య పుస్తక సంఖ్య

BRAOU

### ప్రవేశ సంఖ్య (Accession Number):

గ్రంథాలయం సంపాదించిన అంశాలకు ఇచ్చిన క్రమసూచకసంఖ్యే ప్రవేశ సంఖ్య. దీనిని కూడా గ్రంథ నామం వెనుక పుట నుండి సేకరించవచ్చు. ప్రవేశ సంఖ్యలను ఉపపద్దులపై వేయవలసిన పనిలేదు.

ప్రవేశ సంఖ్యను నమోదు చెయ్యటానికి ఖచ్చితమైన నియమాలు లేవు. కాని సమానత్వాన్ని ఏకరూపాన్ని సాధించటం కొరకు ప్రవేశ సంఖ్యను ప్రధాన పద్దులో కింది నుండి నాలుగవ లైనులో వేస్తారు.

ఇంతవరకు మనం ఒక పఠన పరికరానికి ప్రధాన పద్దులో చేర్చవలసిన వివిధ అంశాల గురించి చర్చించుకున్నాము. ప్రతి క్షేత్రాన్ని ఎక్కడ రాయాలన్నా దానితోపాటు, దానికి ఉపయోగించే సంధాన సంజ్ఞలనూ గుర్తుంచుకోవాలి.

పైన తెలిపిన అన్ని క్షేత్రాలు, అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని కింద ఇచ్చిన పద్దు సహాయంతో ప్రధాన పద్దులోని అన్ని క్షేత్రాలు, అంశాలను సంధాన సంజ్ఞలతో సహా సులభంగా గుర్తుపెట్టుకోవచ్చు.

Dr. BRAOU LIBRARY Acc. No. 115088 Class No. 025 GRA

**సహ రచయిత ఉపపద్దు - యూనిట్ కార్డు పద్ధతి.**

| | | |
|---|---|---|
| 020.09<br>NAR | నారాయ | రామచంద్రరావు, ఎమ్.<br>ణరావు, కె. |
| | సంసవి | భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమం/కె. నారాయణరావు, ఎమ్. రామచంద్రరావు; వెంకటప్పయ్య .- విజయవాడ : సరస్వతి సామ్రాజ్యం, 1979.<br>49 పు. ; 20 సెం.మీ.<br>1. గ్రంథాలయ ఉద్యమం-భారతదేశం. I. గ్రంథనామం |

ఉపపద్దులో అన్ని క్షేత్రాల వర్ణన రాయడానికి బదులు, "మిగిలినది ప్రధాన పద్దులో లాగా" అనే వాక్యాన్ని గుండ్రని బ్రాకెట్లలో రాయాలి. ఉపపద్దు శీర్షికను రెండవ హద్దు నుండి ప్రారంభించి, కొనసాగింపు రెండవ లైనులో ఊహారేఖ / మూడవ హద్దు నుండి రాయాలి.

సరళీకృత విధానంలో రాయుట; ఉపపద్దులో, ఉపపద్దు శీర్షికను రాసి, ప్రధాన పద్దు శీర్షిక, గ్రంథ నామం, గ్రంథకర్తృత్వ క్షేత్రం, కూర్పు, ప్రచురణాది వివరణల క్షేత్రం వరకు రాయుదురు. కింది ఉదాహరణను సరళీకృత ఉపపద్దు తెలియజేస్తుంది.

BRAOU

**అనువాదకుని ఉపపద్దు - సరళీకృత ఉపపద్దు రూపం**

| | | |
|---|---|---|
| 320.092<br>V 44 | వసంత | తులసి, చాగంటి<br>మూన్ |
| | | డా. బాబా సాహెబ్ అంబేద్కర్. |

AACR2 రెండవ భాగంలోని 21.24-21.30 M నియమాలు ఉపపద్దుల శీర్షికల ఎంపికలో సహాయపడతాయి. సాధారణంగా ఉపపద్దులను సహరచయితలు, సహాయకులు, సంపాదకులు, సంకలనకర్తలు, సంబంధిత రచనల రచయితలు, గ్రంథనామం, మాలావివరణ మొదలైన వాటికి తయారుచేస్తారు. ఎక్కువ భాగాలున్న అంశాలకు ఉపపద్దు లేదా విశ్లేషణాత్మక పద్దును ఒక భాగానికి శీర్షికను తయారుచేయాలి. ఆ భాగానికి ప్రత్యేక రచయిత ఉన్నట్లయితే నామ-గ్రంథనామ ఉపపద్దును తయారు చేయాలి.

| | | |
|---|---|---|
| 823.083 POL | | నారాయణరావు, వెలచెర్లు<br>దీ పొలిటికల్ నావెల్ ఇన్ తెలుగు.<br>పొలిటిక్స్ అండ్ ది నావెల్ ఇన్ ఇండియా / ఎడిటెడ్ బై యోగేంద్ర కె. మల్లిక్. |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో వలె) |

భాగాలు లేదా అంగాలు లేదా సంపుటాలను ప్రధాన పద్దులో నోట్ విభాగంలో చూపించాలి. నోట్స్‌లో చూపిన భాగాలను నామ-గ్రంథనామ ఉపపద్దులకు శీర్షికలుగా తీసుకొంటారు. ఈ శీర్షికలను ప్రధాన పద్దులో మిగిలిన ఉపపద్దుల శీర్షికలతో పాటు రాయాలి.

ఆచూకీ పద్దులు సూచీలో పఠన పరికరాలకు తయారుచేసే మూడవ రకపు పద్దులు.

## 1.4.3 ఆచూకీ పద్దులు

BRAOU

AACR-2 లోని 26వ అధ్యాయం ఆచూకీ పద్దుల గురించి వివరిస్తుంది. 'చూడండి', 'ఇంకా చూడండి', నామ-గ్రంథనామ వివరణాత్మక పద్దులు అనే చాలా రకాల ఆచూకీ పద్దులు ఉన్నాయి.

'చూడండి' ఆచూకీ పద్దులు శీర్షికలో ఇవ్వని శీర్షిక రూపానికి జత చేయడానికి తయారుచేస్తారు. శీర్షికలు గ్రంథకర్త పేరు, సంస్థల పేర్లు, గ్రంథనామం, విషయం కావచ్చు.

ఉదా : పఠన మందిరాలు

చూడండి గ్రంథాలయాలు

U.N.E.S.C.O.

*See* Unesco

Aves

*See* Birds

'ఇంకా చూడండి' ఆచూకీ పద్దులు పాఠకులను ఒక పేరు శీర్షిక లేక సారూప్య గ్రంథనామం నుండి దానికి సంబంధం ఉన్న దానికి మార్గం చూపుతుంది.

రాధాకృష్ణన్, సర్వేపల్లి

ఇంకా చూడండి సర్వేపల్లి.

చూడండి, ఇంకా చూడండి పద్దులలో వలే ఒకే పదంతో కాక మార్గదర్శకత్వానికి ఎక్కువ వివరణ కావలసినప్పుడు వివరణాత్మక ఆచూకీ పద్దులను ఇవ్వవలసి ఉంటుంది.

వెంకటశాస్త్రి, చెళ్లపిళ్ల.

ఈ వ్యక్తి దివాకర్ల తిరుపతి శాస్త్రితో

కలిసి చేసిన రచనల కొరకు

చూడండి తిరుపతి వెంకట కవులు.

గమనిక : (i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలు రాయండి.

(ii) మీ సమాధానములను ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూసుకోండి.

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

## 1.7 ముఖ్య విషయాలు

పై వివరణ ద్వారా AACR-2 లోని నియమాలను అనుసరించి గ్రంథ సూచిని తయారుచేయడం నేర్చుకున్నారు. గ్రంథాలయంలోని ప్రతి పఠన పరికరానికి ప్రధాన పద్దు, ఉపపద్దులు, ఆచూకీ పద్దులను తయారుచేయాలి. పఠన పరికరపు రకాన్ని బట్టి ఉపపద్దుల సంఖ్య నిర్ణయించాలి. సూచీకరించిన అంశానికి అన్ని వాఙ్మయ వివరాలను అందించే ప్రాథమిక రికార్డు ప్రధాన పద్దు. దీనిలో శీర్షిక లేదా ప్రధాన ప్రవేశాంశము మూలగ్రంథ కర్తపేర రాస్తారు. మిగిలిన ప్రవేశాంశాలకు ఉపపద్దులను తయారు చేస్తారు. సూచీ పద్దులలో మనం రెండవ స్థాయి వర్ణనను అనుసరిస్తున్నాము. ఉపపద్దులకు యూనిట్ కార్డు పద్ధతిని అనుసరిస్తున్నాము.

సూచీ పద్దులను తయారు చేయటానికి కార్డు విధానాన్ని అనుసరిస్తున్నాము. సూచి పద్దులలో రాయవలసిన సమాచారాన్ని కింది రీతిలో విభాగిస్తున్నాము. 1. శీర్షిక, 2. వర్ణన, 3. ఇతర పద్దుల ఆచూకీ, 4. పరిచయ సంఖ్య, 5. ప్రవేశ సంఖ్య. AACR-2 లో శీర్షిక ఎంపిక, నమోదు; అంశాల వర్ణనకు నియమాల నిచ్చింది. మిగిలిన క్షేత్రాలకు, కోర్సు మెటీరియల్‌లో ఇచ్చిన మన స్వంత విధానాలను కొన్నింటిని అనుసరిస్తాము.

పద్దులో వివిధ క్షేత్రాలను నమోదు చేయటం, పద్దులోని అంశాల వర్ణనకు, శీర్షిక రూపం, సంధాన గుర్తుల వాడకంలో నియమాలను తు.చ. తప్పకుండా పాటించాలి.

## 1.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. ఎ. AACR-2 లో ఇచ్చిన నియమాలను అనుసరించి మనం నిఘంటు సూచీని తయారుచేయవచ్చు.

   బి. AACR-2 ను రెండు భాగాలుగా విడగొట్టారు. మొదటి భాగంలో ఒక అంశపు వర్ణన గురించి, రెండవ భాగంలో శీర్షికల ఎంపిక, నమోదు గురించి నియమాలు ఉన్నాయి.

   సి. ISBD అంటే అంతర్జాతీయ ప్రామాణిక వాఙ్మయ వర్ణన. AACR-2 లో ISBD లో ఇచ్చిన ప్రామాణికతల ఆధారంగా ఒక వర్ణన చేస్తుంది.

2. ఎ. మూడు స్థాయిల వర్ణనలు ఉన్నాయి. ఒక్కొక్క స్థాయిలో ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసి వాటిని మనం మొదటి, రెండవ, మూడవ స్థాయి వర్ణనలుగా విడగొట్టవచ్చు.

   బి. సూచీ ఉద్దేశాన్ని బట్టి లేదా దేని కొరకు సూచీ పద్దు తయారు చేస్తున్నారన్న దాని మీద ఆధారపడి వర్ణన స్థాయిని ఎన్నిక చేస్తారు.

3. ఒక పేరు, పదం, కోడ్ మొదలైనవి ప్రవేశ బిందువు. ఈ ప్రవేశ బిందువు ద్వారా వాఙ్మయ రికార్డులను వెతుకుతారు. సూచీ పద్దులలో ప్రవేశ బిందువును శీర్షిక రూపంలో చూపిస్తారు.

4. ఎ. సూచీ కార్డుల ప్రామాణిక పరిమాణం 12.5 × 7.5 సెం.మీ. (5" × 3"). దీనిలో రెండు నిలువు గీతలు, ఒక అడ్డు గీత ఉంటాయి. మొదటి నిలువు గీతను, మొదటి హద్దు అని, రెండవ నిలువు గీతను రెండవ హద్దు అంటారు. ఇక్కడ ఒక ఊహా హద్దు ఉంటుంది. దానిని మూడవ హద్దు అంటారు.

## 1.10. చదువదగిన పుస్తకాలు


*ANGLO-AMERICAN Cataloguing Rules* / prepared by American Library Association ... et al. North American Text. Chicago : American Library Association, 1967.

*ANGLO - American Cataloguing Rules*, 2nd ed. London : Library Association, 1978. Chapters 1 and 2.

HUNTER, Eric J. AACR2 : *An introduction to the second edition of Anglo-American Cataloguing Rules*, Rev. ed. London : Clive Bingley ; Hamden, Conn : Linnet Books, 1979.

KRISHAN KUMAR. *An Introduction to AACR 2*, 3rd rev. ed. New Delhi : Vikas, 1990.

MAXWELL, Margaret F. *Hanbook for AACR 2 : Explaining and Illustrating Anglo-American Cataloguing Rules, Second Edition*. Chicago : American Library Association, 1980.


## 1.11 పదకోశము

ప్రవేశ బిందువు (Access point) : ఒక పుస్తకాన్ని వెలికితీయడానికి సహకరించే ఒక పద్దు శీర్షిక లేదా బిందువే ప్రవేశ బిందువు. ఇది సాధారణంగా రచయిత పేరు, గ్రంథనామం మొదలైనవి.

ఉపపద్దు (Added Entry) : ప్రధాన పద్దు కాని పద్దు. ప్రధాన పద్దులోని ప్రవేశ బిందువు కాకుండా వేరే పద్దు బిందువులను ఉపపద్దులలో ప్రవేశాంశాలుగా తీసుకుంటారు.

అంశం (Element) : సూచీపద్దులలో వాఙ్మయ వర్ణనచేసే ఒక క్షేత్రం.

శీర్షిక (Heading) : పద్దు పై భాగంలో రాసే ప్రవేశ బిందువు. దీని ద్వారా పఠన పరికరాన్ని కనుగొంటారు.

హద్దు (Indention) : సూచీ పద్దుపై నిలువుగా ఉన్న గుర్తులు. సాధారణంగా ఈ రకమయినవి మూడు హద్దులు ఉంటాయి. మొదటి, రెండవ, మూడవ (ఊహా) హద్దులు.

ద్వితీయపద్దు (Secondary entry): ఉపపద్దులను చూడండి.

ఇతర పద్దుల వివరణ (Tracings) : ఇవి ప్రధాన పద్దులో రాసిన అదనపు శీర్షికలు. వీని సహాయంతో ఉపపద్దులను తయారుచేస్తారు.

ఏకాంశత్యపు లేదా ప్రాతిపదిక కార్డు (Unit Card) : ప్రధాన పద్దుకు ప్రతి తీసి, అన్ని ఉపపద్దుల తయారీకి యూనిట్‌గా వినియోగించి, పైన సరియైన శీర్షికను చేర్చి ఉపపద్దులను తయారు చేస్తారు.

BRAOU

* ఉపపద్దులకు విషయ శీర్షికలను తయారు చేయడం,
* విషయ శీర్షికలకు సంబంధించి ఆచూకీ పద్దులను తయారు చేయడం, చేయగలుగుతారు.

## 2.1 ప్రవేశిక

ఎక్కువ సందర్భాల్లో వినియోగదారుడు ప్రత్యేక విషయంలో తనకు కావలసిన పుస్తకాల కొరకు గ్రంథాలయాన్ని సందర్శిస్తాడు. అతను/ఆమెకు ఆ ప్రత్యేక విషయరంగానికి సంబంధించిన రచయిత లేదా, గ్రంథనామాన్ని (Title) గురించిన అవగాహన లేకపోవచ్చు. కాని ఒక ప్రత్యేక విషయంపై ఆసక్తి ఉండి, దానికి సంబంధించి గ్రంథాలయం నుండి లభ్యమయ్యే పత్రాలన్నిటిని గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి వారికి ఉంటుంది. కాబట్టి గ్రంథాలయ సూచి గ్రంథాలయంలో ఆవిషయంపై సేకరించిన పుస్తకాలను గురించి విషయసూచి ద్వారా తెలియజేయాలి. విషయసూచిని విడిగా గాని లేదా రచయిత, గ్రంథనామ సూచులతో కలిపి గాని నిర్వహించవచ్చు.

విషయ సూచులలో విషయ శీర్షికలు ఆధారంగా తయారు చేసిన సూచి పద్దులు ఉంటాయి. నిజానికి విషయశీర్షికలను తయారు చేయడం సులభంకాదు. దాని కొరకు మీరు సూచీకరణ చేసే పుస్తకాన్ని బాగా పరిశీలించి, దానిలోని విషయాన్ని అవగాహన చేసుకొని, ఆతరువాత ఆవిషయాన్ని తెలియజేసి, దానికి సరిపడే సమగ్రమైన పదాన్ని ఎన్నుకోవలసి వుంటుంది. అదేవిధంగా బహుముఖ పఠన పరికరాల (Multifocal documents) విషయంలో ఒకే పుస్తకంలో ఒకటి కంటే ఎక్కువ విషయాలు ఉండవచ్చు. ఇలాంటి సందర్భాల్లో సూచికి ఎన్ని విషయ శీర్షికలు అవసరమౌతాయో అన్ని తయారుచేయవలసి ఉంటుంది.

పఠనపరికరాల (Documents) విషయనామాన్ని ఎన్నుకునే ముందు ఆవిషయానికి సంబంధించి వేరేవిధమైన లేదా వ్యత్యాసమైన పేర్లతో ఇబ్బంది ఎదురౌతుంది. ఉదాహరణకు 'Thermodynamics' (ఉష్ణశక్తికి, యంత్రశక్తికి గల సంబంధాన్ని గూర్చి వివరించే భౌతికశాస్త్ర విభాగం) అనే పదాన్ని ఇప్పుడు Heat Power (ఉష్ణశక్తి) పేరుతో వ్యవహరిస్తున్నారు. ఒకే విషయానికి సంబంధించిన పుస్తకాలకు వివిధ గ్రంథనామాలు ఉండవచ్చు. వీటివలన విషయ సూచిలో రకరకాల పేర్లవల్ల అనిశ్చిత స్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితిలో చదువరులు తమకు కావలసిన విషయ సూచులను సంప్రదించేటప్పుడు తికమకపడతారు.

విషయశీర్షికలను ఎన్నుకునేముందు ఇలాంటి పరిస్థితిని దూరం చేయడానికి, ఏకరూపాన్ని కొనసాగించటానికి అనేక గ్రంథాలయాలు ప్రామాణిక జాబితాలమీద ఆధారపడుతున్నాయి. జనాదరణ పొంది ప్రఖ్యాతిగాంచిన ముద్రిత విషయశీర్షికల జాబితాలు లైబ్రరీ అఫ్ కాంగ్రెస్ విషయశీర్షికల జాబితా (*Library of Congress List of Subject Headings*), సియర్స్ విషయ శీర్షికల జాబితా (*Sears List of Subject Heading*) అనే వీటిలో మీరు పఠనపరికరాలకు విషయ పద్దులను తయారు చేసేటప్పుడు సియర్స్ జాబితాను అనుసరించాల్సి ఉంటుంది.

## 2.2 సియర్స్ జాబితా (Sears List)

ఈ విభాగంలో సియర్స్ జాబితా విషయ శీర్షికలను గురించి నేర్చుకుంటారు. ఈ జాబితాను ఉపయోగించాల్సిన అవశ్యకత, దాని నిర్మాణమూ, ఈ జాబితాలను అనుసరించి పఠన పరికరాలకు, ఏవిధంగా సరియైన శీర్షికలను నిర్ణయించగలమో అలాగే ఎన్నిక చేసిన విషయ శీర్షికలను ఉపపద్దులలోని లీడింగ్ విభాగంలో ప్రవేశ బిందువుగా ఎలా రాయాలో తెలుసుకుంటారు. దీనితో పాటు విషయాలకు సంబంధించి ప్రత్యామ్నాయ, రూపాంతరాలకు ఆచూకీ పద్దులను (Reference Entries) ఎలా అందించాలో కూడా చర్చించాల్సి ఉంది.

1923 సంవత్సరంలో Minnie Earl Sears (మినివయర్ల్ సియర్స్) ఒక విషయ శీర్షికల జాబితాను ముఖ్యంగా చిన్న గ్రంథాలయాలను దృష్టిలో పెట్టుకొని వెలువరించింది. ప్రస్తుతం దీని 17వ కూర్పు ప్రచారంలో ఉంది. ఈ జాబితాలోని విషయశీర్షికలను, నిఘంటువులో లాగా అక్షర క్రమం (Alphabetical Order) లో అమర్చారు. మీ విషయ సూచీకరణకు సియర్స్ జాబితా విషయ శీర్షికల 12వ కూర్పును అనుసరించాల్సి ఉంటుంది. సియర్స్ జాబితాలోని విషయ శీర్షికలు సాధారణ అక్షరక్రమ సిద్ధాంతాన్ని ఆధారం చేసుకుని సూచీకరణలో నిర్దిష్టపద్దు, సారూప్య శీర్షికలు (Uniform headings), వాడుకలోని పదాలు, సూచీకరణయుక్తితో తయారయినది.

మొట్టమొదటగా మనం జాబితాల నిర్మాణంలో ప్రధానశీర్షిక (Main Headings) లను ఉపవిభాగాల (Sub-divisions)ను ఏవిధంగా పొందుపరచాలో చర్చించాలి. ఆతరువాత వివిధరకాల ప్రధాన శీర్షికలు, ఉపవిభాగాలను

BRAOU

ఆంగ్లభాషలో ఒక పదానికి అనేక అర్ధాలుండటం గమనించే వుంటారు. ఉదా: 'యాన్యువల్స్' (Annuals) అనే పదానికి అల్మనాక్ (Almanacs); ఇయర్‌బుక్స్ (Year Books); క్యాలెండర్స్ (Calandars): ప్లానెట్స్ (Planets) అనే వివిధ అర్ధాలున్నాయి. ఒక పదాన్ని ఏకవచనంగా కాని, బహువచనంగా కాని లేదా ఒక్కొక్కసారి రెండు విధాలుగా గాని ఉపయోగించడం భాష ప్రత్యేకత. ఇది రెండు వ్యత్యస్తమైన అర్ధాలను ఇస్తుంది. చాలా సందర్భాల్లో ఏకవచన ప్రయోగం అసాధారణ లేదా ఆలోచనల సారాంశాలను వ్యక్తీకరిస్తే బహువచనం వస్తువులకు చెందిన ప్రత్యేక లక్షణాలను వ్యక్తీకరిస్తుంది. ఉదా:- Alphabet మరియు Alphabets అనే పదం. Alphabet అనే ఏకవచన ప్రయోగం భాషలోని అక్షరక్రమానికి, పిల్లలకు నేర్పించే ABC లకు వాడటం జరుగుతుంది. అదే విధంగా Alphabets అనే బహువచనాన్ని చిత్రకారులు మొదలైనవారు వాడే వివిధ రకాల అక్షరాల శైలులను వ్యక్తీకరించటానికి ఉపయోగిస్తారు. జాబితాలో రెండు రూపాలనూ ఎక్కువగా వినియోగిస్తారు. అనేకసందర్భాల్లో జాబితాలో రెండు రకాలను ఉపయోగిస్తారు. ఒక్క రూపం అవసరమైనపుడు బహువచనాన్ని ఉపయోగిస్తారు. కాని పండ్లు, గింజల విషయంలో ఏకవచన రూపాన్ని ఎన్నుకోవడం జరిగింది ఉదా:- యాపిల్, సిట్రస్ ఫ్రూట్, ఆరంజ్ మొదలైనవి.

### 2.4.2 సంయుక్త పద శీర్షికలు (Compound Headings)

సియర్స్ జాబితాలో విషయ శీర్షికలను, రెండు నామవాచకాల మధ్య 'మరియు' అనే పదాన్ని జోడిస్తూ సూచించడం జరిగింది. అలాంటి సంయుక్త పదశీర్షికలు దగ్గర సంబంధం ఉండి, సులభంగా విడదీయడానికి వీలులేని ఒకే శీర్షిక కింద కలిసి ఉండేవి, పుస్తకాలలో రచయితలు కలిపి చెప్పేవి. ఈ రకమైన శీర్షికలను రాయడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించటానికి ఒకేరకంగా ఉన్న పదాలనుండి మరొక దానికి అర్హత కలిగించాలి.

అలాంటి శీర్షికలను ప్రత్యేకంగా సూచించవలసినప్పుడు ఎదురయ్యే సమస్యను పరిష్కరించటానికి దానిలో ఏదైనా ప్రత్యేక పదానికి అర్హత ఉంటుంది.

Annuals . *See* **Almancs; Calenders; Year Books;** and General subjects and names of organizations with the subdivision year books, eg. **Literature-Year Books; United Nations-Year Books**

**Annuals (Plants)**

xx **Flower Gardening; Flowers; Plants, Cultivated**

**Composition (Art)**

*See also* **Architecture- Composition, Proposition etc.; Painting**

x Art-Composition

xx **Art; Painting**

**Composition (Music)**

*See also* **Counterpoint; Fugue; Harmony; Instrumentation and Orchestration Music, Popular (Songs, etc)-Writing and Publishing; Musical Accompaniment**

x Music-Composition; Musical Composition; Song Writing.

xx Music-Study and Teaching; Music-Theory

Composition (Printing) *See* Type setting

Composition (Rhetoric). *See* Rhetoric; and names of languages with the subdivision

**Composition and Exercises**

Eg. English Language-Composition and Exercises; etc.

ii) ఒకదానికొకటి సంబంధం ఉన్న రెండు భిన్న విషయాలను తెలపటానికి. ఉదాహరణకు **Art and Religion; Libraries and Community**; Space and Time etc.,

BRAOU

నిర్దిష్టమైన 'చూడండి' మార్గసూచికలు (specific '*see*' reference), నిర్దిష్ట 'ఇంకా చూడండి మార్గ సూచికలు (specific *see also* references), సాధారణ మార్గ సూచికలు (General references).

### 2.5.1 నిర్దిష్టమైన 'చూడండి' మార్గ సూచికలు

ఈ సూచికలు, విషయశీర్షికలుగా వాడని పదాల కోసం జాబితాను సంప్రదించడానికి పాఠకునికి మార్గదర్శకాలౌతాయి. విషయ శీర్షికకు వెనువెంటనే వచ్చే పదాలనుండి 'చూడండి' మార్గ సూచికలు తయారు చేయాలని దీని అర్థం. ఉదా:-

LIBRARIES , COLLEGES AND UNIVERSITY

x College Libraries; Libraries, University; University Libraries

గ్రంథాలయాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు

x కళాశాల గ్రంథాలయాలు: గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయం; విశ్వవిద్యాలయ గ్రంథాలయాలు.

ఇక్కడ ఈ ఉదాహరణలో కళాశాల గ్రంథాలయాలు అనే పదాలకు బదులు గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయం, విశ్వవిద్యాలయ గ్రంథాలయాలు, సియర్స్ జాబితా, గ్రంథాలయాలు, కళాశాల, విశ్వవిద్యాలయం అనే పదాలను వాడాం. వినియోగదారుడు కళాశాల గ్రంథాలయాలు (College libraries) అనే పదం కింద వెతికినట్లయితే ఈ పదం నుండి మార్గ సూచిలోని పదాలను సంప్రదించడానికి సూచించాలి. కాబట్టి 'చూడండి మార్గ సూచి పద్దు' వినియోగదారుడు సంప్రదించే అంశం నుండి తయారుచేయాలి. చూడండి మార్గ సూచీ పద్దు రూపం దిగువ చూపబడింది

కళాశాల గ్రంథాలయాలు

చూడండి

**గ్రంథాలయాలు, కళాశాల, విశ్వవిద్యాలయం.**

BRAOU

అదే విధంగా చూడండి మార్గ సూచిపద్దును అనుసరించి గ్రంథాలయాలు విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయ గ్రంథాలయాలను పదాలతో పూర్తి చేయాల్సి ఉంటుంది.

సియర్స్ జాబితాలో పై విధంగానే చూడండి మార్గసూచిని (ఒకే x- single x) కు బదులు మార్గదర్శక మూలకంగా కళాశాల గ్రంథాలయాలు అనే పదం కింద ఈ విధంగా ఇవ్వబడింది.

కళాశాల గ్రంథాలయాలు, చూడండి గ్రంథాలయాలు, కళాశాల, విశ్వవిద్యాలయం.
(College LIbraries See LIbraries, College and University)

సాధారణంగా చూడండి మార్గ సూచులను పర్యాయపదాలు లేదా పర్యాయపదాలకు దగ్గరగా ఉండే పదాలకు తయారు చేస్తారు. అలాగే విషయ శీర్షికలలో వాడని పదాలకు శీర్షికలను తిరగవేసి రాస్తారు.

స్వేచ్ఛ
x పౌరస్వేచ్ఛ : స్వాతంత్ర్యం : సాధారణ చట్టం : స్వయం స్వేచ్ఛ

**Liberty**
x Civil Liberty; Freedom: Natural Law ; Personal LIberty)

**లేఖలు (letters)**
x ఉత్తర ప్రత్యుత్తరాలు (Correspondence)

**మనసు, శరీరం**
x శరీరం, మనసు

**కుక్కలు (dogs)**
x కుక్క (dog)

**శిల్ప వాస్తు శాస్త్రం, ప్రాచీనం (Ancient)**
x ప్రాచీన శిల్ప (వాస్తు) శాస్త్రం

మాదకద్రవ్యాలు, యువత

x యువత, మాదక ద్రవ్యాలు

xx మందుల దుర్వినియోగం; కౌమారత్వంలో ధర్మం తప్పటం; మత్తు మందులు, యువత

**Library Science**

x Librarianship

xx Bibliography; Documentation; Information science

**గ్రంథాలయ శాస్త్రం**

x గ్రంథాలయాధికారి సభ్యత్వం

xx గ్రంథవిజ్ఞాన పట్టిక; ప్రలేఖన విజ్ఞానం; సమాచార శాస్త్రం

### 2.5.3 సాధారణ ఆచూకీలు

ఒక ప్రత్యేక తరగతికి చెందిన సాధారణ ఆచూకీలు (General References) లేదా సాకల్యమార్గ సూచులను (Blanket References) ఒక శీర్షికకు సంబంధించిన అనేక శీర్షికల ఆచూకీ తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు. ఈ ఆచూకీలవలన ఒక శీర్షికకు సంబంధించి ప్రత్యేకమైన అనేక శీర్షికల ఆచూకీలు తెలుసుకోవలసిన సమస్యను పరిష్కరించవచ్చు. సర్వసాధారణమైన ఆచూకీలు ఈ కింది వాటి నుండి పరిశీలిస్తారు :

1. ఒక తరగతికి చెందిన వివిధరకాల జాతుల సాధారణ పేరు ఉదా:

**Plants**

See also

**Alipine Plants** ..... also names of plants (**e.g. Ferns, Mosses; etc**) Headings beginning with the words **Plant and Plants.**

BRAOU

### అవగాహన పద్ధతి - 2

ఎ) సియర్స్ జాబితాను అనుసరించి ఈ కింది పదాలకు చూడండి మార్గ సూచీలను ఇవ్వండి :

Cat
U.S.A.
Gravity
Space rockets
Laser Photography

గమనిక : i) మీ జవాబులను కింద ఇచ్చిన ఖాళీలలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ జవాబులను సరిపోల్చండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

బి) సియర్స్ జాబితాలో నుండి ఈ కింది పదాలకు ఇంకా చూడండి మార్గ సూచీలను కనుగొనండి.

Apartment Houses
Electronic Toys
Ultrasonics
Women-Political Activity
Business Libraries.

దీనిని ఆధారం చేసుకొని మనం Steel Industry and Trade ను విషయ శీర్షికకు మొదటి భాగంగా తీసుకొనవచ్చు. రెండవ భాగాన్ని తీసుకుంటే సంస్థగురించి మనం కర్మాగారపు వ్యవస్థీకృత క్రమబద్ధత కింద పరిశీలించవలసి ఉంటుంది. Industry - organisation, control మొదలైన వాటి కింద పరిశీలించాలి. మనం దీనికి చూడండి **Industrial Management; Industry and State** ను మార్గసూచిగా చూడవచ్చు. ఇండస్ట్రీ, స్టేట్ కింద వివిధ ఉపవిభాగా లున్నాయి. వాటిలో మన గ్రంథనామానికి సరయిన విషయ శీర్షిక Government Ownership కాబట్టి శీర్షిక Government Ownership.

Steel Industry and Trade

## 2. The structure of Interest Rates in India

Interest అనే అంశం ఆర్థిక వ్యవహారాలకు సంబంధించినది. విషయ జాబితాలో Finance అనే శీర్షిక కింద మనం వెదికితే **Interest Economics** అనే మార్గ సూచి ఉంటుంది. దీనిని ఈ పుస్తకానికి ప్రామాణిక విషయ శీర్షికగా తీసుకొనవచ్చు. విషయానికి భౌగోళిక పరంగా సూచించడానికి దీనిని మనం **Interest Economics- India** అని విభాగించవచ్చు.

## 3. Stock Exchange

స్టాక్ ఎక్స్ఛేంజ్ అనే విషయం చాలా అభివృద్ధి చెందిన స్థానం కలది. కాబట్టి మనం ఈ పదం కింద నేరుగా చూచినట్లయితే ఈ పదాన్నే ప్రధాన విషయ శీర్షికగా పొడి అక్షరాలతో (Block letters) గమనించగలం. ఈ పదం కింద ఇచ్చిన మార్గసూచికలు :

**Stock Exchange**
See also **Bonds; Foreign Exchange; Investments, Securities,**
Speculaters ; Stocks; Wall Street
x options ; Securities Exchange; Stock Market
xx Commerce, Exchange, Finance, Investments, Speculation; Stocks

BRAOU

## 4. The Japanese Political System

ఈ అంశం జపాన్ రాజకీయ యంత్రాంగపు కార్యకలాపాలకు సంబంధించిన విషయం. కాబట్టి మొట్టమొదట మనం Political Science అనే నిర్దిష్ట విషయం కింద ఈ పదాన్ని వెతకాలి. రాజకీయశాస్త్రం కింద చాలా సంబంధిత విషయాలు ఇంకా చూడండి నిర్దేశకాంశ (Directing element) జతచేసి ఉన్నాయి. మనం ఉపశీర్షికల కింద ఇచ్చిన గమనికను పై గ్రంథనామానికి జాగ్రత్తగా చదివినట్లయితే **Politics, Practical** అనే అంశ మొక్కటే తగినదిగా కనబడుతుంది. భౌగోళికపరంగా చూపాలనుకుంటే ఈ శీర్షికను **Politics, Practical - Japan** అని రూపొం దించవచ్చు.

## 5. Buddhism in India and Abroad

'బౌద్ధమతం' ఒక మతం కనుక ఈ పదాన్ని మతాల కింద చూడవచ్చు. ప్రతి మతానికీ సంబంధించిన పేర్లు ఉపవిభాగాలుగా ఉన్నాయి. భౌద్ధమతాన్ని Buddhism గా సూచించాం. ఈ గ్రంథానికి దీనిని ప్రత్యేక విషయ శీర్షికగా నిర్ణయించవచ్చు. అంతేకాకుండా భౌగోళిక ప్రాంతాన్ని బట్టి మనం దీనిని **Buddha and Buddhism - India** గా విభాగింపవచ్చు.

## 6. Women's Education in Eastern India

గ్రంథనామాన్ని బట్టి పుస్తకం తూర్పు భారతదేశంలోని స్త్రీల విద్యకు సంబంధించినదని స్పష్టమవుతుంది. కాబట్టి జాబితాలో Education అనే అంశం కింద education for women ను పరిశీలించాలి. పైన నమోదు చేసి విభాగాలు ఉన్నట్లుగా పరిశీలనలో తెలుస్తుంది. కాబట్టి దీనిని మనం ఈ గ్రంథానికి ప్రత్యేకమైన శీర్షికగా తీసుకొనవచ్చు. తూర్పు భారతదేశంలో స్త్రీ విద్య గురించి తెలియజేయాలంటే Education of Women అనే విషయ శీర్షికకు తూర్పు భారతదేశం అనే పదాన్ని జత చేయవచ్చు.

**Education of WomenBS - India, East**

చాలా రూప విభాగాలు, కొన్ని (Topical) ఉపవిభాగాలు సాధారణమైనటువంటివి కాబట్టి చాలా విషయాలలో వీటిని వాడవచ్చు. వీటిని ఉపయోగించగలిగిన అన్ని విషయాల కింద వీటిని నమోదు చెయ్యలేదు. దానికి బదులుగా సాధారణ ఉపవిభాగాల జాబితాను సియర్స్ లిస్టులోని ఉపోద్ఘాతంలో చేర్చారు.

ఈ ఉపవిభాగాలను విషయ శీర్షికల కింద అవసరమైనప్పుడు వాడతారు. దీనికి అనుబంధంగా సియర్స్ జాబితాలో ఉప శీర్షికల జాబితాను అందించాం. ఈ జాబితా ప్రశ్నోత్తరాల (Key pattern) లాగా ఉపయోగపడుతుంది.

ఈ శీర్షికల జాబితాలోని ఉపవిభాగాలను, అవసరాన్ని బట్టి ఇదేవర్గానికి చెందిన విషయ శీర్షికల కింద ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఆంగ్ల సాహిత్యం (English Literature) కింద జాబితా చేయబడిన ఉపవిభాగాలను వేరే భాషా సాహిత్యాలలో వాడుకోవచ్చు.

| **Category** | | **Key Heading** |
|---|---|---|
| Country | - | United States |
| State | - | Ohio |
| City | - | Chicago |
| Language | - | English Language |
| Literature | - | English Literature |
| Author | - | Shakespeare, William |
| President | - | Presidents - U.S. |
| War | - | World War, 1939-1945 |

### 2.6.3. కాలం లేదా కాలక్రమ ఉపవిభాగాలు (Period or Chronological Subdivisions)

కాలక్రమ ఉపవిభాగాలు, ఉపవిభాగాలకు ఉపవిభాగాలుగా కనబడతాయి - History

India- History, Modern
India- History, Modern- 20th Century
**India- History, Modern- Freedom- 19th Century**

BRAOU

### 2.6.4. స్థలం, స్థానికమైన లేదా భౌగోళిక ఉపవిభాగాలు (Place, Local or Geographic Sub-divisions)

ఒక ప్రత్యేకమైన ప్రాంతానికి సంబంధించిన విషయాన్ని ఈ రకమైన ఉపవిభాగాలు సూచిస్తాయి. భౌగోళిక ఉపవిభాగాల సూచనలు ముఖ్య శీర్షికల తరువాత అప్రధానమైన అంశాలుగా ఇచ్చాం.

Hospitals (May subdiv, geog, country or state) ఈ శీర్షికలు జాబితాలో లేనప్పటికి ఉపవిభాగాలుగా ఉపయోగించవచ్చని సూచిస్తుంది.

Hospitals - India
Hospitals - Andhra Pradesh
**Hospitals - Andhra Pradesh - Visakhapatnam**

కొన్ని సందర్భాల్లో భౌగోళిక ఉపవిభాగాలు విశేషణ రూపంలో గోచరిస్తాయి. Ethics (Many subdiv. geog,) విశేషణ రూపం ఉదా: నీతి శాస్త్రం, జపానీయులు: నీతిశాస్త్రం, యూదులు మొదలైనవి.

## 2.7 జాబితాలో వదిలేసిన శీర్షికలు

ఈ జాబితాలో కొన్ని శీర్షికలను కలుపుతూ మరికొన్నింటిని వదిలివేశాం. ఈ కింద ఇచ్చిన విషయ శీర్షికలు జాబితాలో కలిసినవి.

1. సర్వసాధారణ నామాలు
   - a) Animals
   - b) Chemicals and Mineral substances
   - c) Diseases
   - d) Games
   - e) Musical Instruments
   - f) Organs and regions of the body
   - g) Scientific and Technical Subjects

సూచన : 1. కింద ఇచ్చిన స్థలంలో మీ జవాబులను రాయండి.
2. మీ జవాబులను భాగం చివర ఇచ్చిన జవాబులతో సరిచూసుకోండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 2.9 ముఖ్య విషయాలు

ఈ భాగంలో మనం విషయ శీర్షికల ఆవశ్యకత, ఉద్దేశాల గురించి చర్చించాం. ఒక పాఠకుడు గ్రంథాలయంలో ఒక ప్రత్యేక విషయం మీద ఏయే పుస్తకాలు ఉన్నాయో తెలుసుకోవాలంటే అతని అవసరాలను తీర్చడానికి లేదా సంతృప్తి పరచడానికి సూచిలో ఒక అంశం ఉండాలి. పాఠకులకు ఒక విషయానికి సంబంధించి గ్రంథాలయంలో లభించే వివిధ పుస్తకాలకు సమాచారాన్ని అందించడానికి విషయసూచులను (Subject catalogue) తయారుచేస్తున్నారు. గ్రంథనామంలో ముఖ్య పదాలను ఆధారంగా చేసుకొని సియర్స్ జాబితాలోని విషయ శీర్షికలనుండి ప్రామాణిక విషయ శీర్షిక ఎన్నుకుంటున్నాం. ఈ ప్రామాణిక విషయ పదాలను విషయ ఉపపద్దులకు శీర్షికలుగా వాడుతున్నాం. ఈ భాగం సియర్స్ జాబితా నిర్మాణం విషయ శీర్షికలకు ఉపయోగకరంగా ఉందని వివరిస్తుంది.

## 2.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) Poverty
   b) Public Administration
   c) Commercial Law
   d) Elderly- Housing
   e) Sales Tax
   f) Prisoners of War
   g) English language- Business English
   h) Radio and Music
   i) Catalogs, Classified
   j) Women in Literature and Art.

BRAOU

2. a) Cat *See* CATS
   U.S.A. *See* United States
   Gravity *See* Gravitation

   Space rockets *See* Space Vehicles
   Laser Photography *See* Holography

   b) Apartment Houses
   *See also* Housing ; City Planning

   Electronic Toys
   *See also* Video Games

   Ultrasonics
   *See also* Sound

   Women-Political Activity
   *See also* Women Politicians

   Business Libraries
   *See also* Libraries, Special

WYNAR, Bohdan S. *Introduction to Cataloguing and Classification*. 7th ed. Littleton: Libraries Unlimited, 1985. (Chap. 28)

## 2.13 పదకోశం (Glosary)

| | | |
|---|---|---|
| సాధారణ మార్గ సూచి<br>General reference | : | ఒక ప్రత్యేక వర్గానికి చెందిన శీర్షికలన్నింటికి సాకల్యంగా మార్గదర్శకంగా ఉపయోగపడే మార్గసూచి. |
| 'ఇంకా చూడండి' మార్గ సూచులు<br>(*See also* reference) | : | ఒకే రకంగా ఉండి, సంబంధం ఉన్న విషయ శీర్షికలకు ఆచూకీ తెలిపి, వాటిని విషయ శీర్షికలుగా ఉపయోగించడానికి మార్గాన్ని చూపేవి. |
| 'చూడండి' మార్గ సూచులు<br>(*See* reference) | : | విషయ శీర్షికలుగా వాడని పదాలు లేదా వాక్య భాగాల నుండి విషయ శీర్షికలుగా వాడిన పదాలకు, వాక్య భాగాలకు మార్గాన్ని చూపుతాయి. |
| నిర్దిష్ట విషయం<br>(specific subject) | : | ఒక విశాలమైన శీర్షిక కింద కాకుండా, లభ్యమయ్యే పదాల నుండి అతి నిర్దిష్ట పదం కింద నమోదు చేసిన విషయం. |
| విషయ శీర్షిక<br>(Subject Heading) | : | ఒక పఠనపరికరంలోని విషయాన్ని తెలియజేయడానికి వాడే పదం లేక వాక్య విభాగం. |

BRAOU

ఈ రచన వాల్ట్ వైట్‌మాన్ రాసిన పద్యాలలో ఎన్నిక చేసినది. ఈ డాక్యుమెంట్ సృష్టి కొనసాగడానికి ప్రధాన బాధ్యుడు ఈయన. ఈరచనలో చిత్రకారునికి (Illustrator) ఉపపద్దు ఇస్తారు. వైట్‌మాన్, వాల్ట్ ప్రధాన పద్దు శీర్షిక.

ఉదా: 2.

**ఎ బిబ్లియోగ్రఫీ ఆఫ్ క్రికెట్**

సంకలన కర్త

**F.W. పాడ్‌విక్**

సహసంకలనం

**J.W. మెకంజీ**

పై ఉదాహరణలోని ముఖపత్రంమీది పద క్రమం, లే అవుట్ ప్రకారం ఈ బిబ్లియోగ్రఫీ ఆఫ్ క్రికెట్ వెలువడటంలో ప్రధాన బాధ్యత వహించినది సంకలనకర్త F.W. పాడ్‌విక్ కనుక ఆయన పేరును ప్రధాన పద్దు శీర్షికగా తీసుకుని, J.W. మెకంజీని ఉపపద్దుకు శీర్షికగా ఎంచుకోవలెను.

పాడ్‌విక్ F.W.

ఎ బిబ్లియోగ్రఫీ ఆఫ్ క్రికెట్/ సంకలనం E.W. పాడ్‌విక్, సహకరించినవారు J.W. మెకంజీ

## 3.4. పొరపాటుగా లేదా కల్పిత రచనలను ఒక వ్యక్తికి ఆపాదించటం

ఒక రచన బాధ్యత ఒక వ్యక్తికి పొరపాటుగానో లేదా కల్పితంగానో ఆపాదించినపుడు నిజమైన వ్యక్తిగత రచయిత పేరు కింద లేదా అసలైన రచయిత గురించి తెలియనప్పుడు ఆరచన గ్రంథనామం (Title) కింద నమోదు చేయాలి. ఏ వ్యక్తికయితే గ్రంథకర్తృత్వం ఆపాదితమో ఒకవేళ ఆమె/అతడు ఆరచనకు నిజమైన బాధ్యులు కానప్పుడు ఆవ్యక్తి శీర్షిక కింద ఉపపద్దును తయారు చేయాలి. (AACR2 నియమావళి 21.4C) ఉదా:-

అలిస్ బి టోక్లాస్ (Alice B Toklas)

ఆత్మకథ (autobiography)

గెట్రూడ్ స్టీన్ (Getrude Stein) తన జీవిత కథను తన కార్యదర్శి ఆలిస్ బి. టోక్లాస్ ఆత్మకథగా రాయడం జరిగింది). ఈ కేసులో ప్రధాన పద్దును స్టీన్ (Stein) శీర్షిక కింద, ఉపపద్దును టోక్లాస్ (Toklas) కింద నమోదు చేయాలి.

## 3.5 గుర్తు తెలియని లేదా సందేహాత్మక గ్రంథకర్తృత్వ రచనలు

ఒకవేళ ఏదైనా రచన గుర్తు తెలియని లేదా సందేహాత్మక వ్యక్తిగత రచయిత దైనపుడు దానిని గ్రంథనామం కింద నమోదు చేయాలి.

ఉదా: ది అరేబియన్ నైట్స్

రచయిత గురించి తెలియదు కాబట్టి ప్రధాన పద్దు శీర్షిక గ్రంథనామం అవుతుంది.

ఒకవేళ ఆచూకీ వనరులు ఫలానా రచయిత అయివుండవచ్చేమో అన్నపుడు ఆవ్యక్తిపేరు కింద ప్రధాన పద్దు నమోదు చేసి గ్రంథనామానికి ఉపపద్దును రాయాలి.

ఉదా:- మృచ్ఛకటిక

ఇది శూద్రక మహారాజు గురించి రచించాడనుకుంటున్న హిందూనాటకం. దీనిని సంస్కృత మూలం నుండి ఆంగ్ల గద్యంలోనికి A.W. రైడర్ (A.W. Ryder) అనువదించారు.

శూద్రక

ది మృచ్ఛకటిక: హిందూడ్రామా/ అట్రిబ్యూటెడ్ టు శూద్రక, అను A.W. రైడర్

ఈ రచన శూద్రక మహారాజుచే రాయబడినట్లు అపాదించబడింది. కాబట్టి ప్రధాన పద్దు శూద్రకుడి పేరుతో రాసి గ్రంథనామానికి, అనువాదకునికి ఉపపద్దులు ఇవ్వాలి.

BRAOU

## 3.1. ప్రవేశిక

ఒక పఠనపరికరానికి (document) ప్రధాన పద్దు తయారు చేయడంలో మూడు భాగాలుంటాయి. మొదటిది పఠనపరికరాన్ని వర్ణించటం. రెండవభాగం, ప్రధానపద్దు శీర్షికను (Main Entry Heading) అందించడం, ఇక మూడవ భాగంలో విషయశీర్షిక (Subject headings) లను నిర్ణయించి ఇతర ఉపపద్దుల జాబితాను తయారు చేయడం. దీనిని ప్రధాన పద్దులో ఇతర పద్దుల ఆచూకీ (Tracings Section) అంటారు. ప్రధాన పద్దులో పైన చెప్పిన మూడు భాగాలు - ప్రధాన పద్దు శీర్షిక (Main entry Heading). వివరణ (Discription) ఇతర పద్దుల ఆచూకీ (tracings) క్రమంలో అమర్చుతారు. వర్ణన, ఉపపద్దుల తయారీకి భాగం-1ను సంప్రదించండి. వివిధ నామాలనుండి శీర్షిక ఎన్నుకొనటానికి, రచయితల నామాల నమోదు కొరకు భాగం-3ను సంప్రదించండి. విషయ శీర్షికలను నిర్ణయించటానికి భాగం-2ను సంప్రదించండి.

విశ్లేషణ పద్దులు, రచయితలకు, గ్రంథనామాలకు, విషయానికి కూడ తయారుచేయవచ్చు. విషయ విశ్లేషణ విషయ ఉపపద్దులో ఉంటుంది. కనుక ప్రత్యేకంగా విషయ విశ్లేషణ పద్దులు తయారుచేయనవసరం లేదు. ఈ విభాగంలో రచయిత, గ్రంథనామాలకు మాత్రమే విశ్లేషణ పద్దులు తయారుచేసే విధానం చూపాం.

ఏక సంపుటి పుస్తకాలలోని విషయాన్ని గ్రంథనామం సంపూర్ణంగా సూచించటంలేదని భావించినపుడు మాత్రమే దానిలోని వ్యాసాలకు విశ్లేషణ పద్దులు తయారుచేయాలి. ఈ పద్దులను ముఖ్యంగా ప్రత్యేక సంపుటి గ్రంథనామాలు కల్గిన బహు సంపుటి గ్రంథాలకు తయారుచేయవలసి ఉంటుంది. ఎఎసిఆర్-2 నియమం 13.2 ప్రకారం ఒక బహుసంపుటి/బహుభాగ గ్రంథంలోని భాగాల గ్రంథనామం, ఆ భాగం / సంపుటి సంపూర్ణ గ్రంథం గ్రంథనామంతో సంబంధం లేనిదై వాటికి విశ్లేషణ పద్దులు తయారుచేయాలి. సంపూర్ణ గ్రంథం గ్రంథనామాన్ని విశ్లేషణ పద్దులో గ్రంథమాలగా రాయాలి. ఈ విధానాన్ని ఈ కింద ఇచ్చిన ఉదాహరణలో వివరించటం జరిగింది.

**ఉదాహరణ 6**

భారత ప్రజల సంస్కృతి మరియు చరిత్ర

స్వాతంత్ర్య ఉద్యమం

ప్రధాన సంపాదకుడు

ఆర్.సి. మజుందార్

సహాయ సంపాదకుడు

ఎ.కె. మజుందార్

ప్రచురణ

భారతీయ విద్యాభవన్

బొంబాయి

BRAOU

ఇతర వివరాలు :

1. ఇది ఈ గ్రంథసముదాయంలోని-11వ సంపుటం.
2. రెండవ కూర్పు 1978
3. పేజీలు : 1144
4. పరిమాణం : 25 సెం.మీ.
5. పరిచయ సంఖ్య : 954/భారత.

ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 954 | | |
| భారత | స్వాతంత్ర్య ఉద్యమము / ప్రధాన సంపాదకుడు ఆర్.సి. మజుందార్; | |
| | | సహాయ సంపాదకుడు ఎ.కె. మజుందార్ . - 2 వకూర్పు . - బొంబాయి : భారతీయ విద్యాభవన్, 1978. |
| | | 1144 పు.; 24 సెం.మీ. (భారత ప్రజల సంస్కృతి మరియు చరిత్ర; సం.11) |

ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 333.315484 భారత | | భారతదేశ ఆర్థిక రాజకీయ స్థితి : ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలపై పరిశోధన/ |
| | | సంపాదకుడు బి.ఎ.వి. శర్మ . - విజయవాడ : క్రాంతి పబ్లికేషన్స్, 1980.<br>xxxiii, 569 పు.; 21 సెం.మీ.<br>విషయ సూచి : (ఇచ్చట 33 వ్యాసాల గ్రంథనామాలను రాయాలి)<br>1. భూ సంస్కరణలు - ఆంధ్రప్రదేశ్. I. బి.ఎ.వి. శర్మ. |

విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 333.315484 భారత | | భూ సంస్కరణలు - ఆంధ్రప్రదేశ్.<br>భారతదేశ ఆర్థిక రాజకీయ స్థితి : ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలపై పరిశోధన/ |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

సంపాదకుని ఉపపద్దు

| | | |
|---|---|---|
| 333.315484 భారత | | శర్మ, బి.ఎ.వి.<br>భారతదేశ ఆర్థిక రాజకీయ స్థితి : ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలపై పరిశోధన/ |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 894.82708 | | |
| సమగ్ర | సమగ్ర ఆంధ్ర సాహిత్యం / సంపాదకులు అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి . - 2వ | |
| 4907 | | కూర్పు . - తెనాలి : ప్రభాస పబ్లికేషన్స్, 1999.<br>xvi, 270 పు.; 22 సెం.మీ.<br>పాక్షిక విషయసూచి : తెలుగు నవలలు / ఎ. కృష్ణమాచార్య - తెలుగు పద్యాలు, కథలు, ఇతరాలు / ఎ. పురుషోత్తం.<br>1. తెలుగు సాహిత్యం. I. వెంకటేశ్వరరెడ్డి, అన్నపురెడ్డి. |

విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 894.82708 | | తెలుగు సాహిత్యం |
| సమగ్ర | సమగ్ర ఆంధ్ర సాహిత్యం / సంపాదకులు అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి | |
| 4907 | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 894.82708 | | వెంకటేశ్వరర రెడ్డి, అన్నపురెడ్డి |
| సమగ్ర | సమగ్ర ఆంధ్ర సాహిత్యం / సంపాదకులు అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి | |
| 4907 | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

| | | |
|---|---|---|
| 894.82708 సమగ్ర | తెలుగు పద్యాలు, కథలు, ఇతరాలు / ఎ. పురుషోత్తం . - 102 - 128 పు.; 22 సెం.మీ. | |
| | In సమగ్ర ఆంధ్ర సాహిత్యం / సంపాదకుడు అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి . - 2వ కూర్పు . - తెనాలి : ప్రభాస పబ్లికేషన్స్, 1999. | |

**అవగాహన ప్రశ్నలు - 1**

ఈ కింద ఇచ్చిన గ్రంథనామ పేజీ, ఇతర సమాచారం అనుసరించి సూచీకరణం చేసి విశ్లేషణ పద్దులు కూడ రాయండి.

గమనిక : 1. మీ సమాధానాలను మీ స్వంత నోటు పుస్తకంలో రాయండి.

2. మీ సమాధానాలను ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో సరిపోల్చుకోండి.

**అభ్యాసం 5 (ఎ)**

BRAOU

**ఆధునిక భారతీయ చిన్న కథలు**

సంపాదకుడు
సురేష్ కోహ్లి

ప్రచురణ
ఓరియంట్ లాంగ్‌మెన్
హైదరాబాదు, కొత్త ఢిల్లీ
1983

---

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 823.01 ఆధుని. |
| ప్రవేశ సంఖ్య | : | 5034 |
| పుటలు | : | xvi, 192 |
| పరిమాణం | : | 22 సెం.మీ. |
| కూర్పు | : | 2వ |

---

ఇందులో 24 మంది రచయితల రచనలు ఉన్నాయి.

ఈ కింద ఇచ్చిన రెండు రచనలకు విశ్లేషణ పద్దు రాయండి.

1. పాపాయి ఎందుకు ఏడ్చింది : ముల్కరాజ్ ఆనంద్ (91-97 పు.)
2. సారంగంలో పులి : రస్కిన్ బాండ్ (172-176 పు.)

3. భగవద్గీత. తెలుగు.

శ్రీమద్ భగవద్గీత/ఆంధ్ర పద్యానువాద తాత్పర్యసహితం/అనువాదం ఆదిపూడి సోమనాథరావు, నోరిరామశర్మ.

పై ఉదాహరణలలో శీర్షికగా భగవద్గీత అనే సమరూప గ్రంథనామం ఉపయోగించటం జరిగింది. ఈ విధంగా చేయటం వలన భగవద్గీతకు సంబంధించిన అన్ని గ్రంథాలు గ్రంథసూచిలో ఒకే ప్రదేశంలోకి వచ్చాయి. ఈ పద్ధతి పాటించకపోయినట్లయితే పై గ్రంథాలన్నిటినీ అక్షర క్రమంలో వేర్వేరు ప్రదేశాలలో ఫైలింగ్ చేయవలసి వచ్చేది. ఈ పద్ధతిని అన్ని పవిత్ర గ్రంథాలకు (వేదాలు, ఉపనిషత్తులు, బైబిల్, ఖురాన్, ఆదిగ్రంథం మొదలైనవి) రచయితను నిర్ణయించటం కష్టమైన ఇతిహాసాలు (రామాయణం, మహాభారతం) మొదలైన గ్రంథాలకు పాటించాలి.

కొన్ని పుస్తకాలు గ్రంథనామ పేజీలో ఉన్న గ్రంథనామం కంటే దాని సంక్షిప్త గ్రంథనామం ఎక్కువమందికి తెలిసి ఉంటుంది. అటువంటి పుస్తకాలకు శీర్షికగా గ్రంథకర్త పేరునే రాసినప్పటికీ, గ్రంథనామ క్షేత్రంలో సంక్షిప్త గ్రంథనామాన్ని రాయాలి. ఉదాహరణకు షేక్స్పియర్‌చే రచించబడిన "విషాదాంత మెగ్బెత్" అనే నాటకానికి గ్రంథసూచిలో గ్రంథనామం రాసేటపుడు "విషాదాంత" అనే పదాన్ని వదిలి "మెగ్బెత్" అని మాత్రమే రాయాలి. దీనిని కూడ మరో రకమైన సమరూప గ్రంథనామంగా భావించాలి.

```
        షేక్స్పియర్, విలియం.
            మెగ్బెత్ / విలియం షేక్స్పియర్.
```

BRAOU

అవసరమనుకొంటే ఒక అచూకి పద్దు రాయాలి.

```
        షేక్స్పియర్, విలియం.
            వి షాదాంతం మెగ్బెత్ / విలియం షేక్స్పియర్.
            చూడండి
        షేక్స్పియర్, విలియం
            మెగ్బెత్ / విలియం షేక్స్పియర్
```

ఉదాహరణ : 10

**పరిశుద్ధ గ్రంథం**

(ఇందు పాత మరియు క్రొత్త నిబంధనలు ఇమిడియున్నవి)

హెబ్రూ భాషనుండి తెలుగులోనికి భాషాంతరీకరణ చేయబడినది.

భాషాంతరీకరణం చేసినవారు

**పి. జాన్‌పాల్**

చిత్రాలు

డి. ఫెర్నాండెజ్

ఇండియా బైబిల్ సొసైటి

సికింద్రాబాదు, 1975.

---

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 220.59 |
| ప్రవేశ సంఖ్య | : | 12171 |
| పేజీలు | : | XVI, 242 |
| పరిమాణం | : | 21.8 సెం.మీ. |

---

BRAOU

**ప్రధాన పద్దు**

| | |
|---|---|
| 294.5924<br>MAH | బైబిల్. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన. |
| 12171 | హెబ్రూ పరిశుద్ధ గ్రంథము : పాత, క్రొత్త నిబంధనలు కలవు / హెబ్రూ నుంచి తెలుగు అనువాదం పి. జాన్‌పాల్; చిత్రకారుడు డి. ఫెర్నాండెజ్ . - సికింద్రాబాదు: ఇండియా, బైబిల్ సొసైటీ, 1975.<br>XVI, 242 పు.; 22 సెం.మీ.<br>1. క్రైస్తవ మతం I. జాన్‌పాల్, పి., II. ఫెర్నాండెజ్, డి. III. గ్రంథనామం. IV. గ్రంథనామం : బైబిల్. హెబ్రీ గ్రీక్. |

విషయ ఉపపద్దు

294.5924    హిందూమతము
MAH    భగవద్గీత. తెలుగు మరియు సంస్కృతం.

(మిగిలినది ప్రధాన పద్దులో లాగా)

అనువాదకుని ఉపపద్దు

294.5924    పద్మనాభస్వామి, యామిజాల
MAH    భగవద్గీత. తెలుగు మరియు సంస్కృతం.

(మిగిలినది ప్రధాన పద్దులో లాగా)

BRAOU

చిత్రకారుని ఉపపద్దు

294.5924    బాపు
MAH    భగవద్గీత. తెలుగు మరియు సంస్కృతం.

(మిగిలినది ప్రధాన పద్దులో లాగా)

గ్రంథనామ ఉపపద్దు 1

| | | |
|---|---|---|
| 294.5924<br>MAH | | పరిశుద్ధ గ్రంథము : పాత, కొత్త నిబంధనలు<br>బైబిల్. పాత నిబంధన మరియు కొత్త నిబంధన. |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

గ్రంథనామ ఉపపద్దు 2

| | | |
|---|---|---|
| 294.5924<br>MAH | | బైబిల్ : కొత్త, పాత నిబంధనలు, హీబ్రూ నుంచి అనువాదం.<br>బైబిల్. పాత నిబంధన మరియు కొత్త నిబంధన. |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

## అవగాహన ప్రశ్నలు 6

ఈ కింది పుస్తకాలకు సూచీకరణం చేయండి. మీ సమాధానాలను భాగం చివర ఇచ్చిన సమాధానాలతో సరిచూసుకోండి.

**అభ్యాసం 6 (ఎ)**

మిత్రభేదం

అనువాదం పరవస్తు చిన్నయసూరి

నవరత్న బుక్ డిపో

విజయవాడ.

ఉదాహరణ : 11

**వేయినొక్క రాత్రులు**

ప్రసిద్ధి చెందిన "అరేబియన్ నైట్స్"
కథలకు అనువాదం.

అనువాదం
కొమరోలు వెంకట రమణారావు

చిత్రాలు
ఎస్. లక్ష్మీనారాయణ

క్రాంతి పబ్లికేషన్స్
విజయవాడ, 1965

---

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 398.21 ARA |
| ప్రవేశ సంఖ్య | : | 98981 |
| పేజీలు | : | 5 సంపుటాలు, 3 భౌతిక పుస్తకాలుగా (3211 పు.) |
| పరిమాణం | : | 25 సెం.మీ |

---

**వివరణ :**

ఈ పుస్తకం మూల గ్రంథం "అరేబియన్ నైట్సు"గా ప్రసిద్ధం. అందువలన ఆ పేరునే సమరూప గ్రంథనామంగా ఇచ్చాం. గ్రంథనామంలోనే విషయం ఇమిడి ఉన్నందున వేరే విషయ పద్దు తయారు చేయనవసరం లేదు. నవలా సాహిత్యానికి విషయ పద్దులు వ్రాయనవసరం లేదు.

అన్ని మతాల పవిత్ర గ్రంథాలకు రచయితను నిర్ణయించటం కష్టం. ఆ గ్రంథాలన్నీ వాటి స్వంత పేరుతోనే ప్రసిద్ధాలు. అందువలన వాటి శీర్షికగా వాని సమరూప గ్రంథనామాలనే వ్రాయాలి.

రచయిత పేరు తెలియని గ్రంథాలు, రచయితను నిర్ణయించటం సాధ్యంకాని గ్రంథాలలోను "రచయితలేని గ్రంథాలు" అంటారు. వాటికి శీర్షికగా గ్రంథనామాన్ని రాయాలి. AACR-II నియమము 21.5ఎ ప్రకారం రచయిత లేని లేదా రచయితను నిర్ణయించలేని గ్రంథాలకు, పేరు లేని సంస్థల ప్రచురణలకు వాటి గ్రంథనామంతోనే శీర్షిక రాయాలి.

ప్రధాన పద్దు

| | |
|---|---|
| 328.21 ARA | అరేబియన్ నైట్స్. <u>తెలుగు</u>. |
| | ~~వేయినొక్క రాత్రులు : ప్రసిద్ధి చెందిన అరేబియన్ నైట్స్ కథలకు అనువాదం/~~ అనువాదము కొమరోలు వెంకటరమణారావు; చిత్రాలు సత్తిరాజు లక్ష్మీనారాయణ .-- విజయవాడ : క్రాంతి పబ్లికేషన్స్, 1965.<br>5 సం. 3గా (3211 పు.); 25 సెం.మీ.<br>I. వెంకట రమణారావు, కొమరోలు. II. లక్ష్మీనారాయణ, సత్తిరాజు. III. గ్రంథనామం. |

# త్రివేణి

(ఆంధ్ర జానపద గేయాలు)

సంకలనం

బి. రామరాజు, ఎమ్.ఎ. పిహెచ్.డి.

తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 398.2 ఎమ్7 |
| ప్రవేశ సంఖ్య | : | 4567 |
| ప్రచురణ సం॥ | : | 1987 |
| పేజీలు | : | XII, 82 |
| పరిమాణం | : | 22.5 సెం.మీ |
| జనరంజక గ్రంథావళి | : | సం.22 |

**వివరణ :**

ఎఎసిఆర్-2 నియమం 21.5ఎ ప్రకారం ఏదైన పుస్తకానికి రచయిత పేరు తెలియనపుడు గ్రంథనామాన్నే ప్రధాన పద్దు శీర్షికగా రాయాలి. పవిత్ర గ్రంథాలు, పురాణాలు, ఇతిహాసాలు, జానపద కథలు, మొదలైనవాటికి కూడ రచయితను గుర్తించటం కష్టం. అయితే వాటి విషయంలో ఒక ప్రసిద్ధ నామాన్ని గ్రంథనామంగా (సమరూప గ్రంథనామం) నిర్ణయించి ఆ పేరుతో ప్రధాన పద్దు శీర్షిక రాస్తారు. ఏమైనప్పటికి సమరూప గ్రంథనామ పద్దులకు, రచయిత లేని గ్రంథనామ పద్దులకు భేదం అతి స్వల్పమైనది.

BRAOU

### ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 398.2<br>ఎమ్7 | త్రివేణి | : ఆంధ్రదేశ జానపద గేయాలు / సంకలనం బి. రామరాజు . - హైదరాబాదు: |
| 4567 | | తెలుగు విశ్వవిద్యాలయము, 1987.<br>XII, 82 పు. - (జనరంజక గ్రంథావళి; సం.22)<br>1. జానపద గేయాలు. I. రామరాజు, బి. II. గ్రంథమాల. |

ఉదాహరణ : 13

## భావ ముత్యాలు : కవితా సంకలనము

సంపాదకుడు
కేతు విశ్వనాథరెడ్డి

పోతుకూచి ఏజన్సీస్
మచిలీపట్నం, 1987.

---

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 894.827108 ఎమ్7 |
| ప్రవేశ సంఖ్య | : | 7819 |
| పేజీలు | : | III, 47 పు. |
| పరిమాణము | : | 19 సెం.మీ |

విశ్వసాహితీ రజతోత్సవ ప్రచురణ సం.5
20వ శతాబ్ది పద్యాల సంకలనం.

---

**వివరణ :**

ఒక పుస్తకంలో విషయానికి అనేకమంది రచయితలు బాధ్యత వహించి సంపాదకుని నిర్దేశంలో ప్రచురించినట్లయితే ఆ పుస్తకం గ్రంథనామాన్ని ప్రధాన పద్దు శీర్షికగా రాయాలి. ఈ విషయానికి సంబంధించి ఎఎసిఆర్-2 నియమాలు 27.7ఎ, 21.7బి లలో సూచనలు ఇచ్చాం. నియమం 27.7బి ప్రకారం నియమం 27.7ఎలో ఇచ్చిన జాబితాలోని పుస్తకాలకు ఒక సంయుక్త గ్రంథనామం ఉన్నట్లయితే ప్రధానపద్దు శీర్షిక గ్రంథనామంతోనే రాయాలి. సంపాదకుడు లేదా సంకలనకర్తకు ఉపపద్దు రాయాలి.

BRAOU

### ప్రధాన పద్దు

| | |
|---|---|
| 894.827108<br>ఎమ్7 | భావముత్యాలు : కవితా సంకలనము / సంపాదకుడు కేతు విశ్వనాథరెడ్డి . - |
| 7819 | మచిలీపట్నం : పోతుకూచి ఏజన్సీస్, 1987.<br>iii, 47 పు.; 19 సెం.మీ. - (విశ్వసాహితీ రజతోత్సవ ప్రచురణ; సం.5)<br>20వ శతాబ్ద పద్యాల సంకలనం.<br><br>1. తెలుగు సాహిత్యం. I. విశ్వనాథరెడ్డి, కేతు. II. గ్రంథమాల. |

**అవగాహన ప్రశ్నలు - 7**

ఈ కింద ఇచ్చిన గ్రంథనామ పేజీని అనుసరించి పుస్తకానికి సూచీకరణ చేయండి.

గమనిక : 1) మీ సమాధానాలను మీ స్వంత నోటు పుస్తకంలో రాయండి.

2) మీ సమాధానాలను ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో సరిచూసుకోండి.

తెలుగు భాషా చరిత్ర

సంపాదకుడు

భద్రిరాజు కృష్ణమూర్తి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

సైఫాబాదు, హైదరాబాదు

1982

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 494.82709 తెలుగు |
| క్రమ సంఖ్య | : | 2233 |
| పరిమాణం | : | 27.2 సెం.మీ. |
| పేజీలు | : | XV, 516 పు. |

## 7.7 ముఖ్య విషయాలు

BRAOU

ఈ భాగంలో మనం గ్రంథమాల, బహుసంపుటి/ భాగ గ్రంథాలు, విశ్లేషణ పద్దులు, సమరూప గ్రంథనామాలు, రచయిత లేని గ్రంథాలు మొదలైనవాని గూర్చి చర్చించాం. ఒక విషయంపైగాని, ఒకే ప్రచురణ కర్తచే గాని, సహాయ సంస్థచే గాని, ఒక నిర్దిష్ట లక్ష్యంతోగాని ఒక వ్యక్తిచేగాని / ఒక సంస్థ ద్వారాగాని, ఒక సంయుక్త నామంతో ప్రచురితమయ్యే పుస్తక సమూహాన్ని **గ్రంథమాల** అంటారు. ఆ గ్రంథమాల ప్రచురించిన ప్రతి పుస్తకానికి-ఒక-క్రమసంఖ్య ఉంటుంది. మనం చర్చించిన ఇంకొక ప్రచురణ బహుభాగ పుస్తకాలు. అనేక భాగాలు లేదా సంపుటాలలో ఒక పుస్తకం ప్రచురితమైనప్పటికీ సూచీకరణంలో దానిని ఒక పుస్తకంగానే భావించి సూచీకరణం చేస్తారు. బహుభాగ గ్రంథాలు అనేవి నిర్దిష్టమైన సంపుటాలలో లేదా భాగంలో ప్రచురించబడిన లేదా పూర్తిచేయటానికి ఉద్దేశించిన గ్రంథాలు.

కొన్ని పుస్తకాలు అనేకమంది రచయితల రచనల సంకలనంగా వెలువడుతుంది. అటువంటి రచనలకు సూచీకరణంలో శీర్షికగా గ్రంథనామాలను రాస్తారు. ఆ సంకలనంలోని వ్యక్తిగత రచయితలకు, గ్రంథనామాలకు, విషయాలకు విశ్లేషణ పద్దులను తయారుచేస్తారు.

కొన్ని రకాలయిన ప్రచురణలకు నిజమైన రచయితలు ఎవరు అనే విషయం తెలియదు. ఆ గ్రంథాలు వాని గ్రంథనామాలతోనే ప్రసిద్ధి పొందాయి. ఇతిహాసాలు, పురాణాలు, పవిత్ర గ్రంథాలు, జానపద కథలు మొదలైన వాటికి సమరూప గ్రంథనామ శీర్షికలు రాస్తారు. రచయిత లేని లేదా రచయితను నిర్ణయించటానికి వీలుకాని గ్రంథాలను వాని గ్రంథనామాలతో ప్రధాన పద్దు శీర్షిక రాసి సూచీకరణం చేస్తారు.

గ్రంథనామ ఉపపద్దు

634.8 మామిడిపండ్లు
ఎల్3 జోగిరాజు, గోటేటి

(మిగిలినది ప్రధాన పద్దులో లాగా)

గ్రంథమాల ఉపపద్దు

634.8 గ్రామసేవా గ్రంథమాల
ఎల్3 జోగిరాజు, గోటేటి

(మిగిలినది ప్రధాన పద్దులో లాగా)

BRAOU

చూడండి ఆచూకీ పద్దు: గ్రంథమాలా సంపాదకుడు

పద్మనాభరావు, కాజా.

చూడండి

గ్రామ సేవా గ్రంథమాల; సం.8

అభ్యాసం 4కు సమాధానాలు

ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 494.8273<br>ఎమ్9 | కృష్ణమూర్తి, భద్రిరాజు | |
| 14769,<br>17644,<br>15414 | | మాండలిక వృత్తి పదకోశము / భద్రిరాజు కృష్ణమూర్తి; సహాయకుడు జి. చెన్నారెడ్డి - - హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1989.<br>3 సంపు.: 24 సెం.మీ.<br>పాక్షిక విషయ సూచి : సంపు. 1 అ నుండి గ వరకు<br>1. భాషాపదకోశాలు. I. చెన్నారెడ్డి, జి. II. గ్రంథ నామం. |

విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 494.8273<br>ఎమ్9 | | భాషా పదకోశములు<br>కృష్ణమూర్తి, భద్రిరాజు |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

సహాయకుని ఉపపద్దు

| | | |
|---|---|---|
| 494.8273<br>ఎమ్9 | | చెన్నారెడ్డి, జి.<br>కృష్ణమూర్తి, భద్రిరాజు |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

గ్రంథనామ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 290.592 | | కథా పుష్కరిణి. |
| | సత్యనారాయణశాస్త్రి, మధునాపంతుల | |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

గ్రంథమాల ఉపపద్దు

| | | |
|---|---|---|
| 290.592 | | ఆంధ్ర ధార్మిక ప్రచురణమాల |
| | సత్యనారాయణశాస్త్రి, మధునాపంతుల | |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

సంపాదకుని ఉపపద్దు

| | | |
|---|---|---|
| | సాయినాథాచార్యులు, జి. | |
| | | <u>చూడండి</u><br>ఆంధ్రధార్మిక ప్రచురణామాల |

## సంపాదకుని ఉపపద్దు

| | | |
|---|---|---|
| 823.01 | | కోహ్లీ, సురేష్ |
| అధుని. | | ఆధునిక భారతీయ చిన్న కథలు / సంపాదకుడు సురేష్ కోహ్లీ |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

## రచయిత ఉపపద్దు (1)

| | | |
|---|---|---|
| 823.01 | | ఆనంద్, ముల్క్‌రాజ్ |
| అధుని. | | ఆధునిక భారతీయ చిన్న కథలు / సంపాదకుడు సురేష్ కోహ్లీ |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

## రచయిత ఉపపద్దు (2)

| | | |
|---|---|---|
| 823.01 | | బాండ్, రస్కిన్ |
| అధుని. | | ఆధునిక భారతీయ చిన్న కథలు / సంపాదకుడు సురేష్ కోహ్లీ |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

**విశ్లేషణ పద్దు, గ్రంథనామం (2)**

| | | |
|---|---|---|
| 823.01<br>ఆధుని | | సారంగంలో పులి / రస్కిన్ బాండ్ . - పు. 172 - 176; 22 సెం.మీ. |
| | | In. భారతీయ చిన్న కథలు / సంపాదకుడు సురేష్ కోహ్లీ . - 2వ కూర్పు . - హైదరాబాదు : ఓరియంట్ లాంగ్‌మన్, 1983. |

ఈ గ్రంథం సంపాదకత్వంలో ప్రచురింతం. అందువలన శీర్షికగా ప్రధాన పద్దులో గ్రంథనామాన్నే రాయవలెను. సంపాదకునికి, విషయానికి ఉపపద్దులు ఇచ్చారు. పుస్తకంలోని రెండు రచనలకు రచయిత విశ్లేషణ పద్దులు, గ్రంథనామ విశ్లేషణ పద్దులు తయారుచేశారు.

**అభ్యాసం 5 (బి) కి సమాధానం**

**ప్రధాన పద్దు**

BRAOU

| | | |
|---|---|---|
| 181.45<br>N9 | | యోగ ప్రసంగములు / సంపాదకులు ఎక్కిరాల కృష్ణమాచార్య, కె.ఎస్. శాస్త్రి . - |
| 5034 | | విశాఖపట్టణం : ది వరల్డ్ టీచర్స్ ట్రస్టు, 1999.<br>xvii, 478 పు.; 22 సెం.మీ.<br>పాక్షిక విషయ సూచి : సమాధి పాదము / జటావల్లభుల పురుషోత్తం . - విభూతి పాదము / జీరెడ్డి చెన్నారెడ్డి.<br>1. యోగ విద్య. I. కృష్ణమాచార్య, ఎక్కిరాల. II. శాస్త్రి, కె.ఎస్. |

విశ్లేషణ పద్దు, రచయిత (1)

181.45
N9 పురుషోత్తం, జటావల్లభుల

సమాధి పాదము / జటావల్లభుల పురుషోత్తం . - పు. 205 - 325.; 22 సెం.మీ.

In. యోగ ప్రసంగములు/సంపాదకులు ఎక్కిరాల కృష్ణమాచార్య, కె.ఎన్. శాస్త్రి . - విశాఖపట్నం : ది వరల్డ్ టీచర్స్ ట్రస్టు, 1999.

విశ్లేషణ పద్దు, గ్రంథనామం (1)

181.45
N9 సమాధి పాదము / జటావల్లభుల పురుషోత్తం . - పు. 205 - 325.; 22 సెం.మీ.

In. యోగ ప్రసంగములు/సంపాదకులు ఎక్కిరాల కృష్ణమాచార్య, కె.ఎన్. శాస్త్రి - విశాఖపట్నం : ది వరల్డ్ టీచర్స్ ట్రస్టు, 1999.

BRAOU

విశ్లేషణ పద్దు, రచయిత (2)

181.45
N9 చెన్నారెడ్డి, జీరెడ్డి

విభూతి పాదము /జీరెడ్డి చెన్నారెడ్డి . - పు. 326 - 450.; 22 సెం.మీ.

In. యోగ ప్రసంగములు/సంపాదకులు ఎక్కిరాల కృష్ణమాచార్య, కె.ఎన్. శాస్త్రి - విశాఖపట్నం : ది వరల్డ్ టీచర్స్ ట్రస్టు, 1999.

### గ్రంథనామ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 894.8271 | | మిత్రభేదం. |
| K7 | పంచతంత్రం. మిత్రభేదం. | |
| | | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

అభ్యాసం 6 (బి)

### ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 294 | | |
| వేదము | వేదములు. ఋగ్వేదము. | |
| | | ఆంధ్రవేదములు : ఋగ్వేదము/ తెలుగు అనువాదం బంకుమల్లి మల్లయ్యశాస్త్రి |
| | - - కాపూరు : వినయాశ్రమం, 1940 | |
| 2812 | | 2, 417 పు.; 25 సెం.మీ. |
| | | 1. హిందూమతము. I. మల్లయశాస్త్రి, బంకుమల్లె. II. గ్రంథనామం. |

BRAOU

### విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 294 | | హిందూమతము. |
| వేదము | వేదములు. ఋగ్వేదము. | |
| | | (మిగిలినది ప్రధాన పద్దులోలాగా) |

ప్రధాన పద్దు

| | |
|---|---|
| 494.827<br>M2 | తెలుగు భాషా చరిత్ర / సంపాదకుడు భద్రిరాజు కృష్ణమూర్తి . - హైదరాబాదు : |
| 2233 | ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1982.<br>xv, 516 పు.; 28 సెం.మీ.<br>1. తెలుగు భాష. 2. తెలుగు భాష-చరిత్ర. I. కృష్ణమూర్తి, భద్రిరాజు. |

**విషయ ఉపపద్దు (1)**

| | |
|---|---|
| 494.827<br>M2 | తెలుగు భాష.<br>తెలుగు భాషా చరిత్ర / సంపాదకుడు భద్రిరాజు కృష్ణమూర్తి |
| | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

**విషయ ఉపపద్దు (2)**

| | |
|---|---|
| 494.827<br>M2 | తెలుగు భాష—చరిత్ర.<br>తెలుగు భాషా చరిత్ర / సంపాదకుడు భద్రిరాజు కృష్ణమూర్తి |
| | (మిగిలినది ప్రధాన పద్దులో లాగా) |

అభ్యాసం : 2

**తెలుగు సాహిత్య కోశము**

సంకలనకర్తలు
నల్లపాటి శివనారాయణ
బి. విజయభారతి

సంపుటము 1. ప్రాచీన సాహిత్యం
సంపుటము 2. ఆధునిక సాహిత్యం

ప్రచురణ
తెలుగు అకాడమి
హైదరాబాదు, 1986

---

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | |
| క్రమ సంఖ్య | : | 3299-3300 |
| పరిమాణం | : | 29 × 23 సెం.మీ. |
| పేజీలు | : | సం.1 ముందు 6 పుటలకు పేజీల సంఖ్యలు లేవు, 24 ముందు పుటలు, 584 విషయ పుటలు.<br>సం. 2 , XII, 584-1209 పు. |

---

**అభ్యాసం : 3**

**మంత్ర పదపాఠ సహితము**

2వ కూర్పు

సంపాదకుడు
డా॥ విద్వాన్ విశ్వం. డిఇ.

ఉప సంపాదకుడు
ఎమ్. సత్యనారాయణశాస్త్రి

ప్రథమ సంపుటము
ప్రథమ, ద్వితీయ, తృతీయకాండలు

ప్రచురణ
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
1988

BRAOU

పుస్తకంలో అనేకమంది రచయితల వ్యాసాలు ఉన్నవి. వాటిలో కొన్ని

1. వి.కె. బన్సాల్ : భౌతిక రసాయన శాస్త్రం : వాయువులు. 1-150 పు.
2. ఎ.కె. కర్ : కర్బన రసాయన శాస్త్రం. 160-250 పు.
3. బి.కె. సారంగ్ : పిరియాడిక్ టేబుల్. 350-400 పు.

**అభ్యాసం : 6**

**రంగనాథన్ తత్వము**

(పరిశోధన, ప్రభావం, సమకాలీనత)

సంపాదకుడు

టి.ఎస్. రాజగోపాలం

ప్రచురణ

వికాస్ ప్రచురణాలయము.

కొత్త ఢిల్లీ

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 020/రంగనా. |
| పరిమాణం | : | 22 సెం.మీ. |
| పుటలు | : | XXXVI, 690 పు. |

పుస్తకంలోని రచనలలో కొన్ని

1. ప్రపంచ గ్రంథాలయోద్యమంలో రంగనాథన్ పాత్ర / పి.ఎన్.కౌలా పు. 28-40.
2. గ్రంథాలయం ఒక సజీవ సంస్థ / ఎఫ్.డబ్ల్యు. లాకాస్టర్. పు. 51-53.
3. వ్యక్తిత్వ విభాగము వ్యక్తిత్వము / డి.జె. ఫాస్కెట్. పు. 143-152.

**అభ్యాసం 7**

**గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర**

సంపాదకుడు

ఎన్.టి. హూపర్

ప్రచురణ

మెల్‌గ్రాహిల్ కంపెనీ

న్యూయార్క్, న్యూఢిల్లీ, టోరంటో

**ఇతర వివరాలు :**

| | | |
|---|---|---|
| క్రమ సంఖ్య | : | 4289 |
| పరిమాణము | : | 25.6 సెం.మీ. |
| పుటలు | : | VI, 399 |
| తేది | : | 1983 |

BRAOU

## 7.10 చదవదగిన పుస్తకాలు

ఆంగ్లో అమెరికన్ కేటలాగింగ్ రూల్సు, 2వ కూర్పు, చికాగో: అమెరికన్ గ్రంథాలయ సంఘం; ఒట్టావా: కెనడియన్, గ్రంథాలయ సంఘం, 1978.

కిషన్ కుమార్ : *Introduction to AACR-II*, 3rd rev. col, New Delhi; Vikas Publishing House, 1990.

Mawell, Margaret F. *Handbook for AACR-II : Explaining and Illustrating AACR-2nd edition*, Chicago. American Library Association, 1980.

## 7.11 పదకోశం

| | | |
|---|---|---|
| విశ్లేషణ పద్దు | : | ఒక గ్రంథంలోని ఒక అధ్యాయానికిగాని, ఒక భాగానికిగాని, లేదా ఒక సంకలనం లోని, కొన్ని రచనలకు గాని సంపూర్ణమైన పద్దులను తయారు చేసినట్లయితే ఆ పద్దులను విశ్లేషణ పద్దులు అంటారు. |
| రచయిత లేని గ్రంథాలు | : | రచయిత పేరు గ్రంథంలో ఎక్కడా కనిపించని వానిని లేదా రచయిత తెలియని గ్రంథాలను రచయిత లేని గ్రంథాలు అంటారు. |
| బహుసంపుటి గ్రంథాలు | : | కొన్ని ఖచ్చితమైన భాగాలలో / సంపుటాలలో పూర్తి అయిన లేదా పూర్తి అయ్యే పుస్తకాలను బహు సంపుటి గ్రంథాలు అంటారు. |
| గ్రంథమాల | : | విషయం ద్వారా గాని, రూపం ద్వారా గాని సంబంధం కలిగి ఒక వరుస క్రమంలో ప్రచురించే గ్రంథ సమూహాన్ని గ్రంథమాల అంటారు. |
| సమరూప గ్రంథనామ శీర్షిక | : | సూచీకరణంలో అనేక గ్రంథనామాలకు బదులు, ఒకే రకమైన గ్రంథనామంతో పురాణాలు, పవిత్ర గ్రంథాలు, ఇతిహాసాలు మొదలైనవాటి వివిధ రూపాలను ఒకచోట చేరుస్తారు. అటువంటి గ్రంథనామాన్ని సమరూప గ్రంథనామ శీర్షిక అంటారు. |

BRAOU

1. నియమిత కాల పత్రికలు
2. వార్తాపత్రికలు
3. వార్షిక ప్రచురణలు
4. శాస్త్ర, సాంకేతిక పత్రికలు
5. నియమిత కాలంలో క్రమం తప్పకుండా జరిగే సంఘ సమావేశ చర్యాంశాల ప్రచురణలు మొదలైనవి.
6. ఒక క్రమసంఖ్య కలిగి ఉండి ఒకే గ్రంథనామంతో ప్రచురితమయ్యే చిన్న పుస్తకాలు.

పుస్తకాల లాగా కాకుండా క్రమానుగత ప్రచురణలు ధారావాహికంగా, నిరంతరంగా ప్రచురించే ఉద్దేశ్యంతో మొదలవుతాయి. వాటి ప్రచురణ సాధారణంగా ఒక సంపుటితో ఆగిపోదు. పత్రికలు జీవిత కాలంలో అనేక మార్పులకు లోనౌతాయి. క్రమానుగత ప్రచురణల ప్రతి సంపుటీ ప్రచురణ సంవత్సరాన్నీ క్రమ సంఖ్య లేక అక్షర క్రమాన్ని సూచించే పదాలతో ఉంటుంది. పత్రికలు సాధారణంగా ఈ కింది మార్పులకు లోనౌతాయి.

1. గ్రంథనామ మార్పు
2. ప్రచురణకర్తల మార్పు
3. ప్రచురణ కాలం మార్పు
4. సంపుటి లేదా సంచికల సంఖ్యలో మార్పు
5. ఒక పత్రిక రెండు లేదా అంతకంటె ఎక్కువ పత్రికలుగా విడిపోవటం.
6. రెండు లేక అంతకంటె ఎక్కువ పత్రికలు ఒకే పత్రికగా కలసి ప్రచురితంకావటం మొదలైనవి.

పైన పేర్కొన్న చంచలమైన క్రమానుగత ప్రచురణల లక్షణాలను సూచీకరణంలో సంక్లిష్టాలుగా భావిస్తారు. ఈ అంకంలో సాధారణ పత్రికల గురించి మాత్రమే చర్చించటం జరిగింది. సంక్లిష్ట క్రమానుగత ప్రచురణల సూచీకరణం గురించి ఉన్నతవిద్యా తరగతులలో చర్చించటం జరుగుతుంది. ప్రతి క్రమానుగత ప్రచురణకు ఒక ప్రధాన పద్దు, అవసరమైన పద్దులు తయారుచేస్తారు.

ప్రచురణ ఆగిపోయిన క్రమానుగత ప్రచురణలను, ప్రచురణ పూర్తి అయిన పత్రికలుగా పరిగణిస్తారు. అలాగే నిరంతరంగా ప్రచురించబడుతున్న క్రమానుగత ప్రచురణలను, ప్రచురణ పూర్తికాని క్రమానుగత ప్రచురణలుగా పరిగణిస్తారు. గ్రంథసూచి పద్దులు తయారుచేసేటప్పుడు పూర్తి అయిన క్రమానుగత ప్రచురణలకు, పూర్తికాని క్రమానుగత ప్రచురణలకు వర్ణనలో స్వల్పమైన తేడా ఉంటుంది.

BRAOU

### 8.2.1 క్రమానుగత ప్రచురణల ప్రధాన పద్దులోని వివిధ క్షేత్రాల వర్ణన

AACR-2 లో ఒకటవ భాగంలోని 12వ అధ్యాయంలో క్రమానుగత ప్రచురణల సూచీకరణకు సంబంధించిన నియమాలు ఉన్నాయి. ఆ నియమాలు అంతర్జాతీయ ప్రామాణిక వాఙ్మయ వర్ణన ఆధారంగా తయారుచేసినవి. ఆ నియమాల ప్రకారం పత్రికల వర్ణనలో ఈ కింది క్షేత్రాలు తప్పక ఉండాలి.

1. క్రమానుగత నామం, రచనా బాధ్యత
2. కూర్పు
3. క్రమ సంఖ్య / లేదా అక్షరక్రమాన్నో సూచించే సంఖ్యలు, కాలాన్ని సూచించే సంఖ్యలు లేదా ఇతర ప్రత్యేక గుర్తింపు సంఖ్యలు లేదా పదాలు.
4. ప్రచురణ, పంపిణీ మొదలైన వివరాలు
5. భౌతిక వివరాలు
6. మాలావివరణ
7. గమనిక
8. ప్రామాణిక సంఖ్య

AACR-2 అనుసరించి క్రమానుగత ప్రచురణలను సూచీకరణం చేసేటపుడు పత్రిక మొదటి సంచికలోని గ్రంథనామ పుటను గాని, అది లభించనపుడు గ్రంథాలయంలో లభ్యమయ్యే సంచికలలో మొదటి సంచిక గ్రంథనామ పుటను గాని, ముఖ్య సమాచార వనరుగా ఉపయోగించాలి.

ఏదైనా క్రమానుగత ప్రచురణ మొదటి సంచికను దాని ప్రచురణ కాలాన్ని బట్టి మాత్రమే గుర్తించగలిగినట్లయితే ఆ సంవత్సరాన్ని బ్రాకెట్లు లేకుండా సూచించాలి.

స్పష్టి . - 1960

ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా . - 1880

క్రమానుగత ప్రచురణ తాలూకుప్రచురణ ఇంకా కొనసాగుతూ, గ్రంథాలయం ఆ పత్రిక చందా ఇంకా చెల్లిస్తూ ఉన్నట్లయితే ఈ క్షేత్రం తరువాత " - " (డాష్), ఆ తర్వాత నాలుగు అక్షరాలులు పట్టు ఖాళీతో సూచించాలి.

ఉదా : రామకృష్ణ ప్రభ . - సంపు. 1, సం. 1 (1943) - ----- . - మద్రాసు; శ్రీరామకృష్ణ మిషను, 1943 -

క్రమానుగత ప్రచురణ తాలూకు ప్రచురణ ఆగిపోయినా లేక పూర్తయినా, గ్రంథాలయం చందా చెల్లించటం ఆపివేసినా ఈ క్షేత్రంలో క్రమానుగత ప్రచురణ మొదటి సంచిక వివరాలతో బాటు, చివరి సంపుటం వివరాలను కూడా ఇవ్వాలి.

ఉదా :

ఆంధ్రపత్రిక . - సంపు.1, సం.1 (19...) . - సంపు., సం. (     ) . -

## 4. ప్రచురణ, పంపిణీ మొ. క్షేత్రం :

పుస్తక వర్ణనలో ఈ విభాగానికి వర్తించే అన్ని నియమాలు, క్రమానుగత ప్రచురణలకు కూడా వర్తిస్తాయి. క్రమానుగత ప్రచురణ ప్రస్తుతం ప్రచురితమౌతుంటే, ఆ విషయాన్ని ప్రచురణ సంవత్సరం తరువాత " - " (డాష్) నాలుగు అక్షరాలు పట్టే ఖాళీని ఇవ్వటం ద్వారా సూచిస్తారు.

ఉదా :

గ్రంథాలయ సర్వస్వం . - సంపు.1, సం.1 (1915) - . - విజయవాడ :
ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, 1915 - .

BRAOU

ప్రచురణ సంవత్సరంగా పత్రిక ప్రచురణ కాలాన్ని సూచించే సంఖ్యను కూడ ఉపయోగించవచ్చు. ప్రచురణ పూర్తయిన లేదా నిలిచిపోయిన పత్రికలను వర్ణించేటపుడు వాటి చివరి సంచికల మధ్య " - " గుర్తు ఉంచి సూచించాలి.

ఉదా :

ఇండియన్ ఎకనామిక్ రివ్యూ. - సంపు.1, సం.1 (1965) - సంపు.19 (1984) . -
న్యూఢిల్లీ : ఇండియన్ ఎకనామిస్ట్స్ అసోసియేషన్, 1965 - 1984.

## 5. భౌతిక వర్ణన క్షేత్రం :

ఈ క్షేత్రంలో క్రమానుగత ప్రచురణకు సంబంధించిన మూడు వివరాలు ఉంటాయి.

అ) సంపుటాల సంఖ్య

ఆ) ఇతర భౌతిక వివరాలు

ఇ) పరిమాణం సెంటీమీటర్లలో

ఈ విభాగంలో పుస్తకాలకైతే పుటాది వివరణ ఇస్తారు. కాని పత్రికల విషయంలో పేజీల సంఖ్యను ఇవ్వటానికి వీలుకాదు. ఎందుకంటే పత్రికలు అనేక సంపుటాలలో ప్రచురితమౌతాయి. ప్రతి సంపుటానికి ఒక నిర్దిష్ట సంఖ్యలో సంచికలు ఉంటాయి. ప్రతి సంచికలోను పేజీల సంఖ్య విషయాన్ని బట్టి మారుతూ ఉంటుంది. అందువలన ఈ విభాగంలో పేజీల సంఖ్యకు బదులుగా భౌతిక భాగాలు లేదా సంపుటాల సంఖ్యను ఇస్తారు. ప్రచురణ పూర్తి అయిన లేక నిలిచిపోయిన పత్రికల సంపుటాల సంఖ్యను ఇక్కడ ఇస్తారు.

ఉదా : 24 సంపు.

ప్రచురణ పూర్తికాని క్రమానుగత ప్రచురణగా ఎన్ని సంపుటాలు వెలువడతాయో మనకు తెలియదు కనుక ఈ విభాగంలో మూడు అక్షరాలు పట్టే ఖాళీ వదలి, తరువాత ఆ సంపుటపు సంక్షిప్త సంకేతాన్ని రాస్తారు.

ఉదా :

... సంపు. : చిత్ర ..., 25 సెం.మీ.

ఇ) పద్దు వివరణ : గ్రంథాలయంలో పత్రిక మొదటి సంచిక లభ్యంకానపుడు ప్రధాన పద్దులోని వివరణ ఏ సంచికలోని గ్రంథనామ పేజీపై ఆధారపడి ఉందో ఆ వివరాలను గమనికలో ఇవ్వాలి.

ఉదా : ప్రధాన పద్దు వివరణ సంపు.8, సం.3 (జనవరి 1959) సంచికను అనుసరించి ఉంటుంది.

గమనికలోని ప్రతి వాక్యాన్ని ప్రత్యేక పేరాగా రాయాలి.

## 8. ప్రామాణిక సంఖ్య

క్రమానుగత ప్రచురణలకు లభ్యమైనట్లయితే అంతర్జాతీయ ప్రామాణిక పత్రికా సంఖ్య (ISSN) ను తప్పక వివరణలో ఇవ్వాలి. ఈ సంఖ్యను గ్రంథనామ పేజీలో ఇచ్చిన విధంగానే రాయాలి.

ఉదా : ISSN - 0075-2363

## 9. ఉపపద్దుల వివరాలు

ఇక్కడ అన్ని ఉపపద్దుల వివరాలను తప్పక ఇవ్వవలసి ఉంటుంది. ప్రధాన పద్దు శీర్షిక గ్రంథనామముతో మొదలైనపుడు గ్రంథనామం/క్రమానుగత ప్రచురణ నామంతో ఉపపద్దు రాయనవసరం లేదు.

## 10. పరిచయ సంఖ్య

పత్రికకు ఇచ్చిన పరిచయ సంఖ్యనే రాయాలి.

## 11. ప్రవేశ సంఖ్య

లభ్యత విభాగంలో సూచించిన సంపుటాల ప్రవేశ సంఖ్యలను సంకలిత సంకేతం ద్వారా సూచించాలి.

ఉదా : 100 - 111

అవి వరుసలో లేనపుడు వాటిని ప్రత్యేక ఖండాలుగా రాయాలి.

ఉదా :1102 - 1109; 1120 - 1139;

1142; 1145 -

BRAOU

## 8.2.2 శీర్షికలు

పత్రికల ప్రధాన పద్దు శీర్షికను ఆ పత్రికలోని విషయానికి ఎవరు బాధ్యత వహిస్తారో వారి పేరు మీద రాయాలి.

అ) ఒక పత్రికలోని విషయానికి ఒక వ్యక్తి మాత్రమే బాధ్యత వహిస్తున్నట్లయితే ఆ పత్రిక శీర్షిక ఆ వ్యక్తి పేరు మీద రాయాలి.

ఉదా : విజ్ఞాన ప్రపంచం / జి.వి. పంతులు.

ఇది వార్షిక పత్రిక. దీనిలోని విషయానికి జి.వి. పంతులు బాధ్యత వహించవలసి ఉన్నది. కనుక ఈ పత్రిక శీర్షిక జి.వి. పంతులు పేరు మీద రాయవలసి ఉంది.

ఆ) ఒక పత్రికలో ఏదేని సమష్టి సంస్థ సంస్థాగత విషయాలు మాత్రమే ప్రచురిస్తున్నట్లయితే ఆ పత్రిక శీర్షిక ఆ సంస్థ పేరు మీదనే రాయాలి.

ఉదా : OCLC న్యూస్ లెటర్

ఈ న్యూస్ లెటర్‌లో ఆన్‌లైన్ కంప్యూటర్ లైబ్రరి సెంటర్ (OCLC) సంస్థాగత విషయాలు మాత్రమే ప్రచురిస్తారు. ఇది సంవత్సరానికి నాలుగుసార్లు వెలువడుతుంది. అందువలన దీనికి ఆ సంస్థ పేరు మీదే శీర్షిక రాయాలి.

ఇ) ఒక పత్రికలోని విషయానికి ఏ వ్యక్తీ బాధ్యుడు కాకపోయినా, ఆ పత్రికతో ఏ సంస్థకు సంబంధించిన విషయాలూ లేనపుడు, ఆ పత్రికకు పత్రిక పేరుతోనే శీర్షిక రాయాలి.

ఉదా : బులెటిన్ ఆవ్ మెడికల్ లైబ్రరి అసోసియేషన్

ఈ పత్రికను మెడికల్ లైబ్రరి అసోసియేషన్ ప్రచురించినా దానిలోని వ్యాసాలకు సంస్థ బాధ్యత వహించదు. ఈ పత్రికలో సంస్థకు సంబంధించిన వ్యవస్థాగత విషయాలు ఉండవు. అందువలన ఈ పత్రికకు గ్రంథనామం / పత్రికా

ఉదా : 1

గ్రంథాలయ సర్వస్వము

సంపుటి 63 సంచిక 7 అక్టోబరు 2002

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ పక్షాన వెలువడు సచిత్ర మాసపత్రిక

కార్యస్థానం : విజయవాడ

**ఇతర సమాచారం :**

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 020.5 ఎన్15 |
| ప్రవేశ సంఖ్య | : | 3001-3063 |
| సైజు | : | 25 సెం.మీ. |
| ప్రచురణావధి | : | మాసపత్రిక (1986-) |
| సంపుటాలు | : | 1 నుండి 46 వరకు గ్రంథాలయంలో లేవు |

**వివరణ :**

AACR-2 12వ అధ్యాయంలో క్రమానుగత ప్రచురణల సూచీకరణ విధానాన్ని వివరించాం. పైన ఉదాహరించిన పత్రిక ఒక సంస్థ ప్రచురణ అయినప్పటికి నియమము 21.1బి2 లో ఉదహరించిన ప్రచురణల లక్షణములు ఏవీ ఈ పత్రికలో లేవు. అందువలన ఈ పత్రికకు గ్రంథనామంతోనే శీర్షిక రాయాలి. అయితే ఇక్కడ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. పత్రికలో ఏదేని సంస్థ నిర్వహణకు సంబంధించిన విషయాలు మాత్రమే ఉంటే ఆ పత్రికను సూచీకరించేటపుడు ప్రధాన పద్దు శీర్షికగా సంస్థ పేరునే రాయాలి. ఈ పత్రిక 1915లో మొదలైంది.

BRAOU

ప్రధాన పద్దు

| | |
|---|---|
| 020.5<br>N15 | గ్రంథాలయ సర్వస్వము . - సంపు. 1, సం.1 (1915) - . - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము, 1915. |
| 3001-3063 | సంపు.: 25 సెం.మీ.<br>మాసపత్రిక<br>గ్రంథాలయంలో సంపు. 47, సం.1 (1987) - .................... కలవు.<br>I. గ్రంథాలయ శాస్త్రం - పత్రికలు. I. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ. |

**వివరణ :**

పైన ఉదాహరించిన పత్రికలను AACR-1, ALA నియమావళి ననుసరించి సంస్థాగత ప్రచురణలుగా సూచీకరించేవారు. కానీ AACR-2 లోని 21.B2, 21.1C (3) నియమాలను అనుసరించి ఈ విధమైన పత్రికలకు గ్రంథనామంతోనే ప్రధాన పద్దు శీర్షిక రాయాలి. సంస్థ నామంతో ఉపపద్దు రాయాలి.

**ప్రధాన పద్దు**

020.5
N64
ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ బులెటిన్.

- - సంపు.1, సం.1 (1964) - - - న్యూఢిల్లీ : ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ 1964 -

సంపు.; 25. సెం.మీ.

గ్రంథాలయంలో సంపు.22 (1984), సం.27 (1991); సంపు.29 (1993) కలవు.

I. గ్రంథాలయ శాస్త్రం - పత్రికలు. I. ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్.

BRAOU

**ఉపపద్దు - విషయం**

020.5
N64
గ్రంథాలయ శాస్త్రం - పత్రికలు
ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ బులెటిన్

(మిగిలినవి ప్రధాన పద్దులో లాగా)

ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| 616.24<br>N64 | | శ్వాసకోశ వ్యాధుల త్రైమాసిక పత్రిక . - సంపు. 82 (1988) . - |
| 5001-83 | | . - లండన్ : శ్వాశకోశ వైద్యుల సంఘము, 1988 -<br>సంపు.; 28 సెం.మీ.<br>బ్రిటిష్ శ్వాసకోశ వ్యాధుల పత్రికకు కొనసాగింపు.<br>గ్రంథాలయంలో సంపు; B2 (1988) - కలవు<br>1. శ్వాసకోశవ్యాధులు - పత్రికలు. I. శ్వాసకోశ వైద్యుల సంఘం. |

విషయ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 616.24<br>N64 | | శ్వాసకోశ వ్యాధులు - పత్రికలు<br>శ్వాసకోశ వ్యాధుల త్రైమాసిక పత్రిక . - సంపు. 82 (1988) . - |
| | | (మిగిలినవి ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

సంస్థ ఉపపద్దు

| | | |
|---|---|---|
| 616.24<br>N64 | | శ్వాసకోశ వ్యాధుల సంఘం<br>శ్వాసకోశ వ్యాధుల త్రైమాసిక పత్రిక . - సంపు. 82 (1988) - |
| | | (మిగిలినవి ప్రధాన పద్దులో లాగా) |

## ప్రధాన పద్దు

505
N53

ఆధునిక విజ్ఞానం . - సంపు.1, సం.1 (1953) -

5010-60

. - విశాఖపట్టణం : వై.వి. సోమయాజులు, ఆంధ్రభాషా సమితి, 1953 - సంపు; 23 సెం.మీ.

మాసపత్రిక.

గ్రంథాలయంలో సంపు; 2 (1954) - కలవు

I. శాస్త్ర విజ్ఞానం - పత్రికలు. I. ఆంధ్రభాషా సమితి.

## విషయ ఉపపద్దు

505
N53

శాస్త్రవిజ్ఞానం - పత్రికలు

ఆధునిక విజ్ఞానం . - సంపు.1, సం.1 (1953) -

(మిగిలినవి ప్రధాన పద్దులో లాగా)

BRAOU

## సంస్థ ఉపపద్దు

505
N53

ఆంధ్రభాషా సమితి

ఆధునిక విజ్ఞానం . - సంపు.1, సం.1 (1953) -

(మిగిలినవి ప్రధాన పద్దులో లాగా)

అభ్యాసం - 2 (ఇ)

భారతీయ న్యాయసంస్థ పత్రిక

సంపుటము 28 1986 సంచిక 1

భారతీయ న్యాయసంస్థ
కొత్త ఢిల్లీ

ఇతర సమాచారం :

| | | |
|---|---|---|
| పరిచయ సంఖ్య | : | 340.05 |
| పరిమాణం | : | 24 సెం.మీ. |
| కాలవ్యవధి | : | త్రైమాసిక పత్రిక |

పత్రికను 1959లో ప్రారంభించారు. సంవత్సరానికి ఒక సంపుటం ప్రచురిస్తారు. గ్రంథాలయంలో సంపుటాలు 18, 19 లేవు. గ్రంథాలయం ప్రస్తుతం పత్రికకు చందాదారు. మీ సొంత ప్రవేశ సంఖ్యలను ఇవ్వండి.

## 8.4 ముఖ్య విషయాలు

గ్రంథాలయంలో పుస్తకాల తరువాత క్రమానుగత ప్రచురణలు ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమిస్తాయి. వార్తాపత్రికలు, శాస్త్ర విజ్ఞాన పత్రికలు, మానసిక ఉల్లాసాన్ని, సామాజిక చైతన్యాన్ని కలిగించే పత్రికలు, వాటి ఉద్దేశాల కనుగుణంగా వివిధ కాలవ్యవధులతో వెలువడటాన్ని మీరు గమనించే ఉంటారు. చదువరుల అవసరాలు, అందించే సేవలు ఆధారంగా గ్రంథాలయాలు వార్తాపత్రికలు, శాస్త్ర విజ్ఞాన పత్రికలకు చందాలు చెల్లిస్తూ ఉంటాయి.

AACR-2 ప్రకారం వార్తాపత్రికలు, వార్షిక నివేదికలు, వార్షిక దర్శినులు, సమష్టి సంస్థలు నిర్ణీత కాలవ్యవధిలో ప్రచురించే సమావేశ చర్చావివరాలు, నివేదికలు, స్మారకసంచికలు మొదలైనవాటిని క్రమానుగత ప్రచురణలుగా పరిగణిస్తారు. క్రమానుగత ప్రచురణల ప్రత్యేకలక్షణాల వలన వాటి సూచీకరణంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. AACR-2 లోని 12వ భాగంలో ఇచ్చిన నియమాలు ఈ సంక్లిష్ట సమస్యలను పరిష్కరించి కాలానుగత ప్రచురణల సూచీకరణానికి సహాయపడతాయి.

క్రమానుగత ప్రచురణల సూచీకరణంలో, పుస్తక సూచీకరణంలో ఉండే అన్ని క్షేత్రాలతో బాటు అదనంగా మరొక కాలక్రమ సూచీక్షేత్రంఅని అంటారు. ఈ క్షేత్రంలో క్రమానుగత ప్రచురణల మొదటి సంపుటం, సంఖ్య, ప్రథమ ప్రచురణ సంవత్సరం వివరాలను ఇస్తారు. క్రమానుగత ప్రచురణలు రెండు రకాలు 1. ప్రచురణ పూర్తి అయిన ప్రచురణలు, 2. ప్రచురణ కొనసాగుతున్న ప్రచురణలు. ప్రచురణ పూర్తి అయిన లేక నిలిచిపోయిన లేక చందా నిలిపివేసిన పత్రికల వివరణలో దాని ప్రథమ సంచిక మరియు చివరి సంచిక వివరాలను ఇస్తారు. ఇంకా కొనసాగుతున్న పత్రికలను వాని క్రమానుగత ప్రచురణ సంఖ్య క్షేత్రంలోను, ప్రచురణ వివరాల క్షేత్రంలోను ప్రచురణ సంవత్సరం తరువాత ఒక ' - ' హైఫన్, నాలుగు అక్షరాలు పట్టే ఖాళీ వదలి సూచిస్తారు. గమనిక క్షేత్రంలో క్రమానుగత ప్రచురణల కాలవ్యవధి, గ్రంథనామం మార్పు, గ్రంథాలయ లభ్యత, సూచీకరణ ఏ సంచిక ఆధారంగా జరిగింది వంటి వివరాలను సూచిస్తారు.

## ఉపపద్దు పోషకులు

| | | |
|---|---|---|
| 894.81305 | | తెలుగు అకాడమి (కాకినాడ) |
| | ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక . - సంపు.1, సం.1 (1912) - సంపు.63 (1974). | |
| | | (మిగిలినవి ప్రధాన పద్దులో లాగా) |

AACR-2 నియమాల ననుసరించి సంఘటిత సంస్థలు ప్రచురించే క్రమానుగత ప్రచురణలకు గ్రంథనామం/పత్రికా నామంతోనే శీర్షిక రాయాలి. సంఘటిత సంస్థకు ఉపపద్దు ఇవ్వాలి. క్రమానుగత ప్రచురణల సూచీకరణంలో విషయ శీర్షికలు ఖచ్చితంగా రాయాలనే నియమం లేదు.

BRAOU

**2 (ఆ) జవాబు**

## ప్రధాన పద్దు

| | | |
|---|---|---|
| | తెలుగు లా జర్నల్ . -, సంపు.11, సం.1 (1912) - సంపు. 25 (1926) . - బందరు: | |
| | | తురగా పురుషోత్తం పంతులు, 1912-1926.<br>14 సంపు.; 23 సెం.మీ.<br>కొనసాగింపు : తెలుగు లా వర్తమాని. సంపు.1 (18-92) - సంపు. 10 (1911)<br>మాసపత్రిక<br>I. న్యాయశాస్త్రం - పత్రికలు. |

**విషయ ఉపపద్దు**

| | | |
|---|---|---|
| 340.05 | | న్యాయశాస్త్రం - పత్రికలు. |
| | భారతీయ న్యాయసంస్థ పత్రిక . - సంపు.1, సం.1 (1959) - | |
| 1-52 | | (మిగిలిన వివరాలు ప్రధాన పద్దులో లాగా) |

**స్పాన్సర్ ఉపపద్దు**

| | | |
|---|---|---|
| 340.05 | | భారతీయ న్యాయసంస్థ. |
| | భారతీయ న్యాయసంస్థ పత్రిక . - సంపు.1, సం.1 (1959) - | |
| | | (మిగిలిన వివరాలు ప్రధాన పద్దులో లాగా) |

BRAOU

**వివరణ :**

ప్రధాన పద్దు శీర్షిక గ్రంథనామం/పత్రికా నామంతో రాయాలి. విషయమునకు, స్పాన్సర్‌కు ఉపపద్దు రాయాలి.

## 8.6 అభ్యాసాలు

**అభ్యాసం - 1**

**నడుస్తున్న చరిత్ర**

సంపుటి 10 సంచిక 1, 2002

మాస పత్రిక

ప్రచురణ

ఎస్.పి.వై. రెడ్డి, విజయవాడ

అభ్యాసం - 4

**ఉపాధ్యాయ ప్రగతి**

సంపుటి 2  సంచిక 11  నవంబరు 2002

ఎ.పి.టి.ఎఫ్. అధికార మాసపత్రిక.

ప్రధాన సంపాదకులు
సి.హెచ్. కొండేశ్వరరావు

**ఇతర సమాచారం :**

పరిచయ సంఖ్య :
సైజు : 25 సెం.మీ.
గ్రంథాలయం ప్రస్తుతం పత్రికకు చందాదారుగా ఉన్నది.

**అభ్యాసం - 5**

దీ ఫ్యూచర్ పర్‌ఫెక్ట్ 2001

సంపుటి 22  సంచిక 4  ఏప్రిల్ 1988

ప్రచురణ
బెన్నేట్ కోల్‌మన్ అండ్ కంపెనీ,
బొంబాయి

**ఇతర సమాచారం :**

పరిచయ సంఖ్య :
క్రమసంఖ్య :
సైజు : 28 సెం.మీ.
కాలవ్యవధి : మాసపత్రిక

సంపుటము 1 నుండి 21 వరకు "సైన్సు టుడే" అను నామంతో ప్రచురితం. ఈ సంచికలు గ్రంథాలయంలో లేవు. సంపుటం 26 సంచిక 5, 1972 నుండి పత్రిక ప్రచురణ ఆగిపోయినది.

**అభ్యాసం - 6**

**అకడమిక్ మెడిసిన్**

సంపుటి 64  సంచిక 1  జనవరి 1989

ప్రచురణ
అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ మెడికల్ కాలేజస్
వాషింగ్టన్, డి.సి.

BRAOU

# అనుబంధం (Appendix)

## AACR2 నియమాల వివరణ

గ్రంథసూచీకరణకు సంబంధించి ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమావళి రెండవ కూర్పులో అనేక వందల నియమాలు ఉన్నాయి. ఆ నియమాలన్నింటిని పాఠ్యప్రణాళికలోని భాగాలలో వివరించటం సాధ్యంకాదు. ఇప్పటివరకు చేసిన అభ్యాసాలలో వాటిలో కొన్ని నియమాలను మాత్రమే వివరించటం జరిగింది. ఈ నియమాలలో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఉపయోగించవలసి ఉంటుంది. మన దేశంలోని అత్యధిక సంఖ్యాక గ్రంథాలయాలలో ఈ నియమాలను పుస్తకాలు, పత్రికలు, పుస్తకేతర ప్రచురణల సూచీకరణంలో ఉపయోగిస్తారు. సూచీకరణ చేసేటప్పుడు ఈ కింది క్షేత్రాల వివరణలో మనకు సాధారణంగా అనుమానాలు వస్తాయి.

1. రచయితను గుర్తించటం/నిర్ణయించటం (శీర్షికలో వర్ణించటానికి)
2. గ్రంథనామం, గ్రంథ రచనకు బాధ్యుడైన వ్యక్తి.
3. కూర్పు, కూర్పుకు బాధ్యుడైన వ్యక్తి.
4. ప్రచురణ స్థలం, ప్రచురణ కర్త
5. ప్రచురణ తేది
6. భౌతిక వివరాలు (అనగా విషయ పేజీలు, రేఖా చిత్రాలు, ఛాయాచిత్రాలు, పరిమాణం మొదలైనవి)
7. పుస్తక మాలా వివరణ
8. గమనిక

ఉపపద్దులు, విషయ శీర్షికల వివరాలు AACR-II లో భాగాలు కావు.

ఇప్పటివరకు మీరు కొన్ని నియమాలను గూర్చి తెలుసుకున్నారు. ఈ పాఠ్యభాగంలో మీకు మరికొన్ని వివరణలు ఇచ్చాం. సూచీ ప్రధాన పద్దు వివిధ క్షేత్రాలలోని సమాచారాన్ని ఎక్కడినుండి సేకరించాలన్నది ప్రధాన సమస్య. AACR-II లోని 2.0B2 ఈ సమాచారాన్ని ఎక్కడనుండి సేకరించాలి అనే విషయాన్ని తెలియజేస్తుంది.

BRAOU

| క్షేత్రం | నిర్దేశించిన సమాచార వనరులు |
|---|---|
| 1. శీర్షిక | |
| ప్రధాన పద్దు శీర్షికలో వ్యక్తి పేరుగాని, సంఘటిత సంస్థ నామాన్ని గాని, గ్రంథ నామాన్ని గాని రాస్తారు. | గ్రంథనామ పేజీని ప్రధాన సమాచార వనరుగా ఉపయోగించాలి. |
| ఇప్పటివరకు మనం నేర్చుకొన్న అధ్యాయాలలో ప్రధాన పద్దులో శీర్షిక నియమాలు 21.1A1, 21.1A2, 21.4A, 21.6, 22వ అధ్యాయాన్ని అనుసరించి నిర్ణయిం చటం జరిగింది. ఒక వ్యక్తి పేరు నమోదు చేసేటప్పుడు వాడుకలో ఆ వ్యక్తి ఏ పేరుతో ఎక్కువ ప్రాచుర్యం పొందాడో ఆ పేరుతోనే శీర్షిక నమోదు చెయ్యాలనే అంశం జ్ఞాపకం ఉంచుకోవాలి. ఆ పేరు అతని నిజనామం, మారు పేరు, గౌరవ నామం, కల్పిత నామం, సంక్షిప్త నామం లేదా మరేదైనా పేరులలో ఒకటి కావచ్చు. | |
| ప్రధాన పద్దు శీర్షిక మొదటి నిలువు హద్దు నుండి ప్రారంభమౌతుంది. A2A నియమం ప్రకారం వ్యక్తి పేరు గాని, సంఘటిత సంస్థ పేరు గాని ప్రధాన పద్దు లేదా ఉప పద్దు శీర్షికగా వ్రాయునపుడు ఆంగ్లభాషలోని పెద్ద అక్షరాలలో (Capital Letters) రాయాలి. | |

5. ప్రచురణ క్షేత్రం

ప్రచురణ స్థలం

నియమం 1.వ బి4 నుండి 1.4సి7 వరకు.

కూర్పు వివరణ తరువాత ప్రచురణ వివరాలు రాయాలి. కూర్పులేని గ్రంథాల రచనకు బాధ్యుల వివరాల తరువాత చుక్క, ఖాళీ, అడ్డుగీత, ఖాళీ వదలి ప్రచురణ వివరాలు రాయాలి. (. - )

ఈ క్షేత్రంలోని సమాచారాన్ని కూడ గ్రంథనామ పుట, ముందు పుటలు, ప్రచురణ సమాచార పుటల నుంచి సేకరించాలి. సమాచారాన్ని ఇతర ప్రదేశం నుండి సేకరించినట్లయితే పలకల బ్రాకెట్లలో ఉంచాలి.

ఒక గ్రంథానికి ఒకటి కంటే ఎక్కువ ప్రచురణ స్థలాలు ఉన్నట్లయితే, వానిలో మొదట ఇచ్చిన స్థలాన్ని ప్రచురణ స్థలంగా రాయాలి. ప్రచురణ స్థలాలలో మాతృదేశంలోని ప్రదేశం ఉంటే దానిని కూడ సెమీకోలన్ తరువాత చేర్చాలి.

ఓరియంట్ లాంగ్‌మన్

లండన్, న్యూయార్క్, సిడ్నీ, కొత్తఢిల్లీ.

ఈ గ్రంథాన్ని మన దేశంలోని గ్రంథాలయంలో సూచీకరణ చేస్తున్నట్లయితే దానిని ఈ కింది విధంగా సూచించాలి. లండన్; కొత్తఢిల్లీ : ఓరియంట్ లాంగ్‌మన్.

నియమం 1.4సి3 ప్రకారం ఒక ప్రచురణ స్థలాన్ని తేలికగా గుర్తించటానికి ఆ ప్రదేశం పేరు తరువాత, దేశం/రాష్ట్రం/ఇతర ప్రాదేశిక స్థలం పేరును గాని ఉపయోగించాలి.

**ప్రచురణకర్త, పంపిణీదారుడు**

ఈ క్షేత్రానికి సంబంధించిన నియమాలు రూలు సంఖ్య 1.4 డి1 నుండి 1.4ఇ1 వరకు ఉన్నాయి. ప్రచురణకర్త పేరు ప్రచురణ స్థలం తరువాత : (కోలన్) ఉంచి రాయాలి.

గ్రంథనామ పేజీ ముందు పుటలు, కోలోఫన్‌లను ఈ క్షేత్ర వివరణలో ప్రధాన సమాచార వనరుగా పరిగణించాలి.

1.4డి2 నియమం ప్రకారం ప్రచురణకర్త, పంపిణిదార్ల పేర్లను వివరణలో రాసేటపుడు అంతర్జాతీయంగా వారు సంక్షిప్త నామంతో పొందిన ప్రసిద్ధ పేర్లనే ఉపయోగించాలి. ఒకరి కంటే ఎక్కువ ప్రచురణ కర్తలు ఉన్నట్లయితే మొదటి ప్రచురణ కర్త పేరు మాత్రమే వివరణలో రాయాలి. (రూలు సంఖ్య 1.4బి8)

ఒక ప్రచురణ ప్రచురణకర్తతో పాటు, పంపిణీదారుడు కూడ ఉన్నట్లయితే వివరణలో ఆ విషయాన్ని ఈ కింది విధంగా సూచించాలి.

న్యూయార్క్ : మెగ్రాహిల్; టాటా మెగ్రాహిల్ [పంపిణి దారుడు]

ప్రచురణ తేది :

ఈ క్షేత్రానికి సంబంధించిన నియమాలు 1.4F1 నుండి 1.4G4 వరకు ఉన్నాయి. సాధారణంగా ఒక పుస్తకం నూతన- కూర్పు తేదీనే ప్రచురణ తేదీగా పరిగణిస్తారు.

ఈ క్షేత్ర వివరణకు ముఖపత్రం ముందు పుటలు, కోల్‌ఫన్‌లను ప్రధాన సమాచార వనరులుగా పరిగణించాలి.

BRAOU

**పుటాది వివరణ**

ఒక పుస్తకానికి పేజీ సంఖ్యలు లేనపుడు వాటిని లెక్కించి వలకల బ్రాకెట్లలో రాయాలి. ముందు పుటలను ప్రత్యేకంగా సూచించాలి. ఉదాహరణకు ఒక పుస్తకంలో పేజీలు 1-44, 1-200, 1-126గా ముద్రితమైనట్లయితే వానిని ఈ కింది విధంగా సూచించాలి.

44, 200, 126 పు.

సంపుటాలలో ప్రచురించిన పుస్తకాలకు పుటల సంఖ్య అవిచ్ఛిన్నంగా కొనసాగించినట్లయితే అటువంటి వాటిని ఈ కింది విధంగా సూచిస్తారు.

ఉదా : 2 సంపు. (xxiv, 365 పు.)

పై విధంగా కాకుండ, ప్రతి సంపుటానికి ముందు పుటలు వేరుగా ఉన్నట్లయితే, మొదటి సంపుటంలోని ముందు పుటలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, మిగిలిన సంపుటాలలోని ముందు పుటలను వదలివేయాలి. కొన్ని పుస్తకాలలో ప్రతి సంపుటానికి ముందు పుటలు, విషయ పుటలు విడిగా ముద్రిస్తారు. అటువంటపుడు వివరణలో ఈ కింది విధంగా సూచిస్తారు.

2 సంపు. ; (ix, 436: xii, 542 పు.)

ఈ విధమైన వివరణ ఇవ్వవచ్చునా, అవసరం లేదా అనే విషయాన్ని AACR-II లో సూచీకరణ చేసే వ్యక్తి అభీష్టానికే వదిలి వేశారు. అనేక సంపుటాలు ఉన్నపుడు పేజీల సంఖ్యను వివరణలో ఇవ్వనవసరం లేదు.

రేఖా చిత్రాలు, మ్యాపులు, మనిషి బొమ్మలు, ఛాయా చిత్రాలు మొదలైన వానిని, పేజీల సంఖ్య తరువాత కోలను (:) ఉంచి సూచించాలి. రెంటి కంటే ఎక్కువ వివరణలు ఇవ్వవలసి వచ్చినపుడు వాటిని కామా (,) తో వేరుచేయాలి.

ఉదా : xxii, 268 పు. : రే.చిత్ర., మ్యాపులు.

**పరిమాణం :**

పుస్తకం పరిమాణాన్ని సెంటీమీటర్లలో సూచించాలి. పరిమాణం సూచించేటపుడు పుస్తకం వెన్ను ఎత్తును మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. పుస్తకం వెడల్పు, ఎత్తుకంటే ఎక్కువ ఉన్నపుడు గాని, లేదా పుస్తకం వెడల్పు ఎత్తులో సగం కంటే తక్కువ ఉన్నపుడు గాని ముందుగా పుస్తకం ఎత్తును రాసి తరువాత హెచ్చవేత గుర్తు (×) రాసి పుస్తకం వెడల్పు రాయాలి. (నియమం 1.5 నుండి 2.5 వరకు)

BRAOU

## చదవదగ్గ పుస్తకాలు

ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు - 2వ కూర్పు

విభాగాలు 1 & 2

అధ్యాయం 21 : నియమాలు 21.1ఎ1, 21.1ఎ2, 21.4ఎ, 21.6, 21.11, 21.12, 21.13, 21.14.

అధ్యాయం 22 : నియమాలు 22.2, 22.3, 22.4, 22.5, 22.6, 22.8, 22.10, 22.11, 22.12, 22.13, 22.15, 22.16, 22.17, 22.18, 22.19, 22.22, 22.24, 22.25.

అధ్యాయం 24 : నియమాలు 24.1, 24.3ఇ, 24.3ఎఫ్, 24.7, 24.18, 24.20

అధ్యాయం 25 : నియమాలు 25.17, 25.18

అధ్యాయం 26 : నియమాలు 26.0, 26.2, 26.3, 26.4

## అభ్యాసాలు

ప్రధాన పద్దు శీర్షిక రాయడానికి అనుసరించవలసిన నియమాలను వివరించండి. మీ సమాధానానికి ఉదాహరణలను జోడించండి.

1. ఒక రచనకు ముగ్గురు రచయితలు ఉన్నట్లయితే ప్రధాన పద్దు శీర్షికగా దేనిని రాయాలి ?
2. ఒక రచనకు నలుగురు రచయితలు ఉన్నట్లయితే ప్రధాన పద్దు శీర్షికగా ఏమి రాస్తారు ?
3. రచనకు బాధ్యుల వివరాల క్షేత్రంలో ముగ్గురు, నలుగురు రచయితలు ఉన్నపుడు ఆ సమాచారాన్ని ఎలా సూచిస్తారు ?
4. ఒక రచయిత రచనలను, నిజనామంతోను, మారు పేరుతోను చేస్తున్నపుడు ప్రధాన పద్దు శీర్షికగా ఏ నామాన్ని వ్రాయాలి ?
5. ఒక రచయిత తన రచనలను నిజనామంతోను, మారు పేరుతోను చేస్తాడు. కాని అతడు సాహిత్యంలో ఆ మారు పేరుతో ప్రసిద్ధమైనపుడు, శీర్షికగా ఏ నామాన్ని రాయాలి ?
6. ఒక రచయిత సాహిత్యంలో తన స్వంతనామంతో ప్రసిద్ధుడైనా తన మారుపేరుతో కూడా రచనలు చేసినపుడు ఏ నామంతో శీర్షిక రాయాలి ?
7. ఒక రచయిత్రి వివాహ పూర్వ నామంతో రచనలు చేస్తున్నది. వివాహం తరువాత ఆమె పేరు మార్చుకొన్నప్పటికి ఆమె వివాహ పూర్వనామంతోనే ప్రసిద్ధురాలయితే ఏ నామంతో శీర్షిక రాయాలి ?
9. ప్రాచీన భారతీయ రచయితల పేర్లను శీర్షికగా రాసేటపుడు పాటించవలసిన నియమాలను వివరించి వానికి కనీసం ఆరు ఉదాహరణలను ఇవ్వండి.
10. ఇద్దరు రచయితలకు ఒకే పేరు ఉన్నది. ప్రధాన పద్దు శీర్షిక రాసేటపుడు ఆ రెండు పేర్లను ఎలా వేరు చేస్తారు?
11. ప్రధాన పద్దు గ్రంథనామ క్షేత్రంలో గ్రంథనామాన్ని, గ్రంథనామ పుటలో ఇచ్చిన విధంగానే రాయాలి. అట్లా కాకుండ ఏవైనా మార్పులు చేయవలసి వచ్చినపుడు ఏ యే మార్పులు చేయవచ్చు ?
12. ఒక పుస్తకానికి రెండు భాషలలో రెండు గ్రంథనామ పుటలు ఉన్నాయి. వాటిలో దేనిని ప్రధాన సమాచార వనరుగా ఉపయోగించాలి?
13. గ్రంథనామాన్ని సంక్షిప్తీకరించవచ్చా ? సంక్షిప్తీకరించినట్లయితే ఏ యే నియమాలు పాటించాలి ?
14. ఉప గ్రంథనామాన్ని, సమాంతర గ్రంథనామాలను ప్రధాన పద్దులో ఎలా వివరిస్తారు ?
15. కూర్పు వివరణను, ప్రధాన పద్దులో ఎక్కడ ఇవ్వాలి ?
16. ఈ కింది ప్రచురణకు కూర్పు వివరణను ఏ విధంగా రాస్తారు ?

    అ) కోలన్ వర్గీకరణం

    రచయిత ఎస్.ఆర్. రంగనాథన్

    7వ కూర్పు మార్పులు, చేర్పులు చేసినవారు

    ఎమ్.ఎ. గోపీనాథన్

BRAOU

# గ్రంథాలయ సూచీకరణ ప్రయోగం

## ఖండం -II

## AACR2 ః పుస్తకేతర పఠన సామగ్రి

BRAOU

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

2004

34. అనేక సంపుటాలలో ప్రచురితమైన పుస్తకంలో పేజీల సంఖ్యలు మొదటి సంపుటం నుండి చివరి సంపు వరకు ఒకే వరుస క్రమంలో ఉన్నాయి. దానిని సూచీకరణంలో ఎలా సూచించాలి?

35. అనేక సంపుటాలలో ప్రచురింతమైన పుస్తకం 1963 నుండి 1971 వరకు 8 సంవత్సరాలలో ప్రచురితం. దాని ఎలా సూచించాలి ?

36. ఒక పుస్తకాన్ని అనేక సంపుటాలలో ప్రచురించాలని నిర్ణయించారు. మొదటి సంపుటం 1978లో ప్రచురింతమైంది. 2వ సంపుటం 1980లో ప్రచురితం. మూడవ సంపుటం 1982లో ప్రచురితమయినది. ఇంకా కొన్ని సంపుటాలు ప్రచుణకావలసి ఉన్నవి. దానిని సూచీకరణంలో ఎలా సూచించాలి ?

37. ఒక పుస్తకం సంపుటాలకు వేరు వేరు పేజీ సంఖ్యలు ఉన్నాయి. దానిని భౌతిక వివరణలో ఎలా సూచిస్తారు ?

38. ఒక పుస్తకంలో అనేక రేఖా చిత్రాలు ఉన్నాయి. దానిని ఎలా సూచిస్తారు ?

39. పుస్తకంలో రేఖాచిత్రాలు, మ్యాపులు, మనిషి బొమ్మలు, ఛాయాచిత్రాలు ఉన్నాయి. వానిని వివరణలో ఏ క్రమంలో రాయాలి. వాటిని ఏ సంక్షిప్త నామాలతో సూచించాలి ?

40. ఒక పుస్తకం ఎత్తు 22.2 సెం.మీ., వెడల్పు 14.1 సెం.మీ. దానిని ఎలా సూచించాలి ?

41. ఒక పుస్తకం ఎత్తు 9 సెం.మీ. దానిని ఎలా సూచించాలి ?

42. ఒక పుస్తకం ఎత్తు 22 సెం.మీ., వెడల్పు 6 సెం.మీ. దానిని వర్ణనలో ఎలా సూచించాలి ?

43. పుస్తకం ఎత్తు 22 సెం.మీ., వెడల్పు 30 సెం.మీ. దానిని వర్ణనలో ఎలా సూచించాలి ?

44. అనేక సంపుటములలో ప్రచురించబడిన పుస్తకంలోని అన్ని సంపుటములు ఒకే పరిమాణములో లేవు.

    అ) సంపుటాల పరిమాణంలో 2 సెం.మీ.ల కంటే ఎక్కువ వ్యత్యాసం లేదు.

    ఆ) సంపుటాల పరిమాణంలో 2 సెం.మీ. కంటే ఎక్కువ వ్యత్యాసం కలదు.

45. మాలా వివరణను ప్రధాన పద్దులోని ఏ క్షేత్రంలో ఇవ్వాలి ?

46. అ) మాలా వివరణలో సంఖ్య ఇవ్వబడలేదు. సంవత్సరం మాత్రమే ఇవ్వబడినది. దానిని వివరణలో ఎలా సూచించాలి ?

    ఆ) మాలా సంఖ్య సంపుటముగా సూచించబడినది. దానిని వివరణలో ఎలా సూచించాలి ?

BRAOU

47. మాలకు సంబంధించి బాధ్యత వహించే వ్యక్తి వివరాలను ఎక్కడ సూచించాలి ? ఎలా సూచించాలి ?

48. ISBN అంతర్జాతీయ ప్రామాణిక పుస్తక సంఖ్యను వివరించటానికి అనుసరించవలసిన నియమాలు ఏమిటి?

49. గమనికను వివరణలో ఎప్పుడు ఇవ్వవలసి ఉంటుంది ?

50. విరామ చిహ్నాల గురించి వివరించండి. ఈ కింద ఇచ్చిన వివరాలను సూచించటానికి ప్రధాన పద్దులో ఏ యే విరామ చిహ్నాలను ఉపయోగిస్తారు ?

    అ) రచనకు బాధ్యులైన మొదటి వ్యక్తి లేదా సంస్థ పేరుకు ముందు ...

    ఆ) ఇతర బాధ్యుల పేర్లకు ముందు ...

    ఇ) కూర్పు వివరణకు ముందు ...

    ఈ) తరువాత ఇచ్చే కూర్పు వివరణకు ముందు ...

    ఉ) ప్రచురణ స్థలానికి ముందు ...

    ఊ) రెండవ లేదా తరువాతి ప్రచురణ స్థలాలకు ముందు ...

    ఎ) ప్రచురణ తేదీకి ముందు ...

    ఏ) పుస్తక పరిమాణానికి ముందు ...

    ఐ) భౌతిక వివరణలో అనుబంధ మ్యాపులను ఏ విధంగా సూచిస్తారు ?

    ఒ) గమనికలోని వాక్యాలన్నీ ఒకే పేరాగా రాయాలంటే, ఆ పదాల మధ్య ఏ విరామ చిహ్నాలను ఉపయోగిస్తారు?

    ఓ) రెండు ISBN లు ఉంటే వాటిని ఏ విరామ చిహ్నంతో వేరు చేస్తారు ?

# కోర్సు - 08 : సూచీకరణ ప్రయోగం

సూచీ అన్నది గ్రంథాలయంలోని గ్రంథ సముదాయాన్ని తెలియజేసే సాధనం. శాస్త్రీయ సూత్రాల ఆధారంతో తయారుచేసిన సూచీ చాలా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలదు. దీని కొరకు చాలామంది వ్యక్తులు, సంస్థలు నియమాలను సంకలనపరచి, చాలా సూచీకల్పాలను ప్రచురించారు. వాటిలో ఎఎసిఆర్2, డా. ఎస్.ఆర్. రంగనాథన్ వర్గీకృత సూచీకల్పం (సిసిసి) బాగా ప్రచారం పొంది, మన గ్రంథాలయాలలో వినియోగిస్తున్నారు.

ఈ కోర్సు డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంవారు అందిస్తున్న (బిఎల్ఐఎస్‌సి) కోర్సులో సూచీకరణ ప్రయోగానికి సంబంధించి పాఠ్యప్రణాళికలోని అంశాలను అందిస్తుంది. ఈ కోర్సులో రెండు ఖండాలు ఉన్నాయి. మొదటి ఖండంలో ఆంగ్లో-అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పు ననుసరించి ముద్రిత సామగ్రికి సంబంధించి ఉంది. రెండవ ఖండంలో ఆంగ్లో-అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పును అనుసరించి పుస్తకేతర పఠన సామగ్రికి సంబంధించినది. పుస్తకేతర పఠన సామగ్రి సూచీకరణను మొదటిసారిగా 2003 సం॥లో సి.సి.సి. బదులుగా ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ కోర్సు ప్రత్యేక లక్ష్యాలు

- విద్యార్థులు సూచీకల్పం - ఆంగ్లో అమెరికన్ సూచీకరణ నియమాలు, రెండవ కూర్పు (ఎఎసిఆర్2) నిర్మాణం గురించి అర్థం చేసుకొనడం.
- వ్యక్తిగత, సంస్థాగత నామాల ఎన్నిక, నమోదుల గురించి చర్చించడం.
- ఒక సూచీ పద్దులో ముద్రిత, అముద్రిత సామగ్రి వాఙ్మయవర్ణన ఎలా నమోదు చేయాలో వివరించడం.
- ప్రయోగాత్మకంగా పరిష్కరించిన ఉదాహరణల ద్వారా ప్రధాన, ఉపపద్దులను తయారు చేయడం, తెలుసుకొనడం.
- విషయ పద్దుల జాబితాలనుండి విషయ పద్దులను ఎన్నిక చేసుకొని వాటిని విషయ ఉపపద్దులకు వాడే విధానం వర్ణించడం.
- అవగాహన కొరకు ఇచ్చిన సూచీ సమస్యలను, అభ్యాసాలలో ఇచ్చిన వివిధ ఉదాహరణలను పరిష్కరించడం.

BRAOU

దూర విద్య ద్వారా అభ్యసించే విద్యార్థులకు కోర్సు సామగ్రి స్వయం బోధకంగా ఉండటానికి కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటుంది. సౌకర్యార్థం పాఠ్య ప్రణాళిక కొన్ని ఖండాలుగాను, అవి మరల వివిధ పాఠ్య భాగాలుగా విభాగించబడ్డాయి. ప్రతి భాగం విషయంలోని ఒక ప్రత్యేక క్షేత్రానికి పరిమితమవుతుంది. ఈ భాగాలు మీకు ఇబ్బంది కలుగకుండా అర్థమయ్యే రీతిలో విషయ నిపుణులచే తయారుచేయబడ్డాయి.

ప్రతి పాఠ్యభాగం ఉద్దేశాలు, లక్ష్యాలతో ప్రారంభమయి, ఆ భాగంలోని విషయాలను ప్రవేశికలో తెలుపుతుంది. అవగాహన ప్రశ్నలు-వాటి జవాబులు మీకు ఎంతవరకు అర్థం అయిందో తెలుసుకోవడానికి సహకరిస్తాయి. ప్రతి భాగంలోను కీలక అంశాలు సారాంశంలో చోటు చేసుకున్నాయి. మీకు సులభంగా అర్థం అవడానికి చివరిలో సాంకేతిక పదాలు చేర్చబడ్డాయి. ఇంకా తుది పరీక్షకు మీకు శిక్షణ ఇవ్వడం కొరకు నమూనా ప్రశ్నలు చేర్చబడ్డాయి.

భావి గ్రంథ భాండాగారులయిన మీకు సూచీకరణలోని వివిధ సమస్యల పరిష్కారానికి ఈ కోర్సు మెటీరియల్ ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయం ఆశిస్తున్నది.

# ఖండం-II : ఆంగ్లో-అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పు ననుసరించి- పుస్తకేతర పఠన సామగ్రిని సూచీకరించడం.

తొలి ఖండంలో మీరు ఆంగ్లో-అమెరికన్ సూచీకరణ నియమాలు, 2వ కూర్పు ననుసరించి ముద్రిత సామగ్రిని సూచీకరించడం నేర్చుకున్నారు. ఈ ఖండంలో మనం ఎ.ఎ.సి.ఆర్2 ను అనుసరించి పుస్తకేతర పఠన సామగ్రిని సూచీకరించడం నేర్చుకుందాము. ఈ ఖండంలో ఎనిమిది భాగాలు ఉన్నాయి. ప్రతి భాగం ప్రత్యేకమైన పుస్తకేతర పఠన సామగ్రిని తెలియజేస్తుంది. అవి దేశ పట సంబంధ సామగ్రి, వ్రాత ప్రతులు, లేఖన సామగ్రి, శబ్ద పఠన సామగ్రి, చలన చిత్రాలు, ఇంకా వీడియో రికార్డింగులు, సూక్ష్మరూపాలు, కంప్యూటర్ ఫైల్సు). అవకాశం ఉన్నంతవరకు ప్రధాన నియమాలను మీకు వివరించడం కొరకు ఆయా పఠన సామగ్రికి సంబంధించిన ఉదాహరణలు ఇవ్వబడ్డాయి.

మొదటి భాగం పుస్తకేతర పఠన సామగ్రి సూచీకరణకు ఉపోద్ఘాతాన్ని అందిస్తుంది. దీనిలో నిర్వచనాలు, రకాలు, సూచీకరణ చేయుటలో ఎదురయ్యే సమస్యలను పొందుపరచాము. అంతర్జాతీయ ప్రామాణిక వాఙ్మయ వర్ణనను అనుసరించి పుస్తకేతర పఠన సామగ్రిని ఏ విధంగా సూచీకరించాలో తెలుపుతుంది.

రెండవ భాగం దేశపటాలకు సంబంధించినది. మ్యాపులు, అట్లాసులు, గ్లోబులు మొదలైనవి ప్రధానమైన పట సంబంధ సామగ్రి. ఈ భాగంలో ఈ మూడు రకాల దేశ పట సంబంధ సామగ్రిని సూచీకరించే విధానాన్ని తెలపడంతోపాటు సమాధానాలతో కూడిన ఉదాహరణలను చేర్చారు.

మూడవ భాగం వ్రాతప్రతులు. అచ్చు వేయకుండా చేతితో వ్రాసి ఉన్న వాటిని వ్రాత ప్రతులు అంటాము. ఉత్తరాలు, వీలునామాలు, డిసర్టేషన్లు, డైరీలు, విల్లు మొదలైన రూపాలలో ఇవి ఉంటాయి. ఈ భాగంలో వివిధ రకాలైన వ్రాత ప్రతులను ఎలా సూచీకరించాలో తెలియజేయడమైనది.

నాలుగవ భాగం లేఖన సామగ్రి గురించి దృశ్య రూపంలో ఉన్న సమాచారాన్ని అందించే ప్రధాన వనరు. ఈ లేఖన సామగ్రి పెయింటింగ్‌లు, డ్రాయింగ్‌లు, టెక్నికల్ డ్రాయింగులు, ఛార్టులు, పోస్టర్లు మొదలైనవి లేఖన సామగ్రి. ఈ సామగ్రి భౌతిక వర్ణనను నమోదు చేసేటప్పుడు సూచీకారుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అందువలన వీలైనన్ని ఎక్కువ ఉదాహరణలు చేర్చడమైనది.

5వ భాగం శబ్ద పఠన సామగ్రి సూచీకరించడం. ఎ.ఎ.సి.ఆర్2 ననుసరించి శబ్ద పఠన సామగ్రి అంటే "యాంత్రిక లేదా ఎలక్ట్రానిక్ విధానాలను అనుసరించి శబ్ద ప్రకంపనాలను నమోదు చేయటం ద్వారా దీనిని పునరుత్పత్తి చేయడం". ఎ.ఎ.సి.ఆర్2లో 21వ అధ్యాయంలో ప్రవేశ బిందువుల ఎన్నిక తెలియజేస్తుంటే, 6వ అధ్యాయం వర్ణనకు నియమాలను అందిస్తుంది.

